


రామయ్య సన్నిధిలో ఆనందోత్సాహం నడుమ..

# వసంతోత్సవం

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ — సా॥ 06 : 32

సహర్ — ఉ॥ 04 : 42




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 05, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


# కంచం సాక్షిగా.. కకుర్తి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుమ్ములాట..
- ఆగిన పేదల బియ్యం
- కేంద్రం ప్రకటించినా కరుణించని రాష్ట్ర ప్రభుత్వం
- క్రమం తప్పిన ప్రజా పంపిణీ విధానం
- నేటికీ స్పష్టత లేని పంపిణీ తేదీ

## పేదవాడికి తిండి గింజల్లో దగా..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం జనవరి 2023 నుండి సంవత్సరం చివరి వరకు తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరం పాటు 5 కేజీల బియ్యం ఉచితంగా ఇస్తున్నట్లు ప్రకటించి నాలుగు నెలలు కావస్తున్నా.. నేటికీ ఆచరణలోనికి రాలేదు. జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ప్రకటించిన 5 కేజీల ఉచిత బియ్యాన్ని ఏప్రిల్ నెల నుండి విడుదల చేస్తామని ప్రకటించింది. ఏప్రిల్ నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటనలకు అనుగుణంగా తెల్లకార్డులోని ప్రతి కుటుంబసభ్యుడికి 10 కేజీల బియ్యం వస్తాయని, కరువు కాలంలో ఆసరాగా నిలుస్తుందని లక్షలాది మంది ప్రజలు ఎదురుచూస్తుండగా మరోసారి దగా చేస్తూ ఏప్రిల్ నెలకు సంబంధించి తెల్ల రేషన్ కార్డుదారులలోని ప్రతి కుటుంబ సభ్యుడికి 6 కేజీల బియ్యం వరకే ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం ఆశ్చర్యానికి గురి చేసింది.


వివరాలు 2లో..








- ఓఆర్‌సి పొందనప్పుడు అవి ప్రభుత్వ భూములే
- తెలంగాణా హైకోర్టు తుది తీర్పు

# ఇనాం హక్కులు వారసులకు మాత్రమే



అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఎవరైతే వాస్తవ ఇనాందారులున్నారో., వీరు నేరుగా "ఓఆర్‌సి" లు పొందకుండా, ఆ భూముల్ని ఇతరులకు విక్రయిస్తే వాటిని ప్రభుత్వ భూములుగా మాత్రమే పరిగణించాలని తెలంగాణా హైకోర్టు తన తాజా తీర్పులో నిర్దేశించింది. ఈ తరహా అసైన్డ్ ల్యాండ్స్ అమ్మకాలు-కొనుగోళ్ల విషయంలో నెలకొన్న ప్రతిష్ఠంభనకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ భుయాన్, జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ పి.శ్రీసుధ ల ఫుల్‌బెంచ్ తెరదించింది. ఉభయ తెలుగురాష్ట్రాల్లో ప్రత్యేకించి తెలంగాణా లోని అనేక ప్రాంతాల్లో దీనిపై చాలా కాలంగా వివాదాలు చెలరేగి, తగువులు కోర్టులకెక్కి నలుగుతున్నాయి. కాగా తాజా పర్యవసానంతో చట్టాన్ని ఎవరికి తోచిన విధంగా వాళ్ళు తమకు అనుకూలంగా 16లో...




# టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజీలపై మంత్రి సబిత సీరియస్

- కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు మంత్రి ఆదేశాలు

ఖమ్మం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని




# అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

- చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ విష్ణు ఎస్. వారియర్




# కంచం సాక్షిగా.. కక్కుర్తి

(మొదటి పేజీ తరువాయి..)

**మాట ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం దగా చేస్తుందా ?**

కేంద్రం ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయకుండా దగా చేస్తుందా ..? అని అనుమానాలు ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి. వీటిపై సమాచారం కొరకు ఏ అధికారిని ప్రజాసంఘాలు ప్రశ్నించినా సరైన సమాధానం లభించకపోవడం గమనార్హం. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 7,05,773 తెల్ల రేషన్‌కార్డులు కలిగి ఉండగా ఇందులో అంత్యోదయ అన్నయోజన పథకం కింద 45,534 కార్డులు ఉండగా, ఫుడ్ సెక్యూరిటీ కార్డులు 6,60,273 కార్డులు కలిగి ఉన్నవి. వీటిలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 18,740 (ఏఎఫ్ఎస్‌సీ) కార్డులు, 2,93,683 (ఎఫ్ఎస్‌సీ) కార్డులు కలిగి ఉన్నవి. ఇట్టి కార్డులకు సంబంధించి 8,44,340 మంది కుటుంబసభ్యులు కలిగి ఉన్నారు. దీని ప్రకారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే బియ్యంతో పాటు అదనంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన ప్రకారం నెలకు 4221.70 టన్నుల బియ్యాన్ని కేటాయించాల్సి ఉంది. అదేవిదంగా ఖమ్మం జిల్లాకు 4,12,090 ఎఫ్ఎస్‌సీ కార్డులు 26,794 ఏఎఫ్ఎస్‌సీ కార్డులు మొత్తంగా కలిపి 4,38,884 కార్డులు కలిగి ఉన్నవి. వీటికి గాను 11,37,527 మంది కుటుంబసభ్యులు కలిగి ఉండగా ఒక్కొక్కరికి 5 కేజీల చొప్పున 5687.635 టన్నుల బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది కాకుండా కేంద్రం ప్రకటించిన ప్రకారం అదనంగా ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయాలి.

2019 మార్చి నెలలో సంబవించిన కరోనా మహమ్మారి కారణంగా పేదవాడికి తిండి గింజలు దొరకని పరిస్థితి నెలకొనడంతో ఆనాటి నుండి కేంద్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్‌కార్డులోని ప్రతి కుటుంబ సభ్యుడికి 5 కేజీల బియ్యాన్ని ఉచితంగా ప్రకటించగా మరో అడుగు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వేసి రాష్ట్ర వాటా కింద మరొక 5 కేజీల బియ్యాన్ని కలిపి మొత్తంగా 10 కేజీల ఉచిత బియ్యాన్ని దశల వారీగా కేటాయిస్తూ పంపిణీ చేస్తూ వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 19,81,687 మంది కుటుంబసభ్యులు కలిగిన 7,05,773 తెల్ల రేషన్ కార్డులకు నెలకు 9,909.335 టన్నుల బియ్యాన్ని పేదవాళ్ళు కోల్పోతున్నారు. కేంద్రం ప్రకటించిన జనవరి నుండి ఇప్పటి వరకు నాలుగు నెలలుగా 39,637.340 టన్నుల బియ్యాన్ని పేదలు కోల్పోయారు. ఎఫ్‌సీఐలో బియ్యం నిల్వలు పేరుకుపోవడం, పేదవాడికి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారడం వంటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం మరోసంవత్సరం పాటు ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయంగాను, ప్రభుత్వ విధానాల పరంగా గాను సమస్యలు తలెత్తడంతోను, కేంద్ర ప్రభుత్వం తరుపున కేంద్ర మంత్రులు సైతం తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలు రాష్ట్ర వాటాలో వేసుకుని కేంద్రానికి ఎటువంటి సంబంధం లేనట్లు ప్రవర్తిస్తున్నారని, నేరుగా జిల్లా కలెక్టర్‌ను సైతం నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటువంటి వైరుధ్యాల మధ్య కేంద్రం ప్రకటించిన బియ్యాన్ని పేద వాడికి దరిచేరని పరిస్థితులు ఉన్నాయా ..? లేవా ..? అని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కేంద్రం ప్రకంటించి నాలు గు నెలలు గడుస్తున్నా .. నేటికి రాష్ట్ర వాటా కింద ఇస్తున్న బియ్యంలో ఒక్కొక్క కుటుంబసభ్యుడికి మరొక కేజీ తగ్గించి 5 కేజీలు మాత్రమే ఉచితంగా పంపిణీ చేయడం వెనుక రాజకీయ వైరుధ్యమా ..? లేక మరే విధమైన సమస్యలు ఉన్నాయా అని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఏది ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదవాడిపై కరుణ చూపించాల్సిన ప్రభుత్వాలు నోటి కాడ తిండి గింజలను ప్రకటించి లాక్కోవడం తగదని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి.

**-క్రమం తప్పిన ప్రజా పంపిణీ విధానం**

**-నేటికి స్పష్టత లేని పంపిణీ తేదీ ..**

ప్రజాపంపిణీ వ్యవస్థలో 1వ తారీఖు వచ్చిందంటే పేద వాడికి రేషన్ బియ్యం వస్తాయని ఒక నమ్మకం ఉండేది. ఎప్పుడు 1వ తారీఖు వస్తుందా .. రేషన్ బియ్యం తెచ్చుకుందామా ... ఇంటిలో తిండి గింజలకు ఇబ్బంది లేకుండా చూసుకుందామా అని ఎదురుచూసే లక్షలాది మంది నిరుపేదలకు నేడు జరుగుతున్న పరిస్థితులు అర్థం కాక అర్ధాకలితో అలమటిస్తున్నారు. గత సంవత్సరం క్రితం వరకు 1వ తారీఖు నుండి 15వ తారీఖు వరకు చౌకదుకాణాల ద్వారా పేదలకు బియ్యం పంపిణీ చేసే వారు. 16వ తారీఖు నుండి 20వ తారీఖు వరకు జమ లెక్కలు పూర్తి చేసుకుని 21 నుండి నెల చివరి వరకు స్టేజ్ 2 పాయింట్‌ల నుండి చౌకదుకాణాలకు నిత్యావసర వస్తువులు చేరవేసే వారు. ఈ విధానం మొత్తం సక్రమంగా జరిగేటట్లుగా క్షేత్రస్థాయిలో డిప్యూటీ తహసిల్దార్ (సివిల్‌సప్లై), తహసిల్దార్‌లు పర్యవేక్షిస్తూ ఉండేవారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అదికారి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పర్యవేక్షిస్తూ ఉండేవారు. సుమారు సంవత్సర కాలంగా స్టేజ్ 2 నుండి చౌకదుకాణాలకు సరఫరాలో స్థబ్దత ఏర్పడి అనుకున్న సమయంలో నిత్యావసరాలు చేరవేయలేకపోతున్నారు. దీనికి అనేక కారణాలు తెలియవస్తున్నాయి. ముఖ్యంగా స్టేజ్ 1 వద్ద నుండి స్టేజ్ 2 కు సకాలంలో బియ్యం సరఫరా కాకపోవడం, స్టేజ్ 2లో బియ్యం తరలించడానికి అవసరమైన వాహనాలు సక్రమంగా లేకపోవడం, హమాలీ సమస్యలు వంటివి తరుచూ ఎదురవుతున్నాయి. దీని వలన చౌకదుకాణాల నుండి కార్డుదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యం తేదీ .. 5వ తారీఖుకు మార్చడం జరిగింది. కొన్ని నెలల్లో ఇది కూడా సాధ్యం కాక 10వ తారీఖు వరకు కూడా పంపిణీ ప్రారంభం జరగడం లేదు. దీని కారణంగా పంపిణీ ముగింపు తారీఖు 19వ తారీఖుకు మొదలుకొని దశల వారీగా పొడిగిస్తూ నెల ఆఖరి వరకు సాగుతుంది. ఇటు క్రమం తప్పడం వలన తదుపరి నెలకు చౌకదుకాణాల వారీగా కేటాయించాల్సిన బియ్యం ఆలస్యం కావడంతో పంపిణీ వ్యవస్థ మొత్తం క్రమం తప్పింది. దీంతో పేద వాడికి తమ చౌకదుకాణాలకు ఎప్పుడు బియ్యం వస్తాయో .. ఎప్పటి వరకు ఇస్తారో అనే పక్కా సమాచారం లేక పలు దఫాలుగా చౌక దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేడు ప్రారంభం కావాల్సిన ఏప్రిల్ నెల పంపిణీ విధానంపై అధికారుల నుండి చౌకదుకాణం డీలర్‌లకు స్పష్టత లేకపోవడంపై ఈ రోజు కూడా పంపిణీ సాగుతుందనే నమ్మకం లేదు. ఇప్పటికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది చౌకదుకాణాలకు నిత్యావసర వస్తువులు చేరలేదు. ఇట్టి అస్తవ్యస్థమైన పంపిణీ విధానాన్ని గాడిలో పెట్టాలని ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు కోరుతున్నాయి.

# ఇనాం హక్కులు వారసులకు మాత్రమే

(మొదటి పేజీ తరువాయి..)

అన్వయించుకోవడం ఇకపై చెల్లదు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పుకు కట్టుబడి ఉండాల్సిందే.

**ఏమిటీ "ఓఆర్‌సి" :**

ఇనాం భూములకు సంబంధించి తరచూ మనం వినేపదం "ఓఆర్‌సి". అంటే ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్ అన్నమాట. దీని నేపథ్యమేంటో చూస్తే పూర్తి సమాచారం అవగతమవుతుంది. పూర్వం రాజుల కాలంలో అనేక కులవృత్తులు చేసుకునే పేదకుటుంబాలకు, నాటి పాలకులు సాగు భూములను "ఇనాం" గా ఇచ్చేవారు. అంటే ఈనాటి ఎసైన్డ్ ల్యాండ్స్ మాదిరిగానే. వీటిని సేవ్యం చేసుకుని జీవించాలనే సదుద్దేశ్యంతో అలా చేసేవారు. కాలక్రమేణా 1955 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం "ఎపి-తెలంగాణా ఏరియా అబాలిషన్ ఆఫ్ ఇనాం ఏక్ట్-1955" పేరుతో తొలి సంస్కరణ తీసుకొచ్చింది. దీని ప్రకారం ఏంటంటే ఈతేదీ నుంచీ ఇకపై ఇనాం భూముల పంపిణీ ఉండదని చెప్పేస్తూ..,ఇప్పటిదాకా అనుభవంలో ఉన్న వ్యక్తులు తమకు జారీ చేయబడిన ఇనాం భూములను ఇతరులకు విక్రయించుకోవచ్చని సూచించారు. అందుకు విధిగా "ఆర్‌డిఓ" స్థాయి అధికారి నుంచి పొందిన "ఓఆర్‌సి" కలిగి ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమని అందులో పొందుపరిచారు. 1.నేరుగా ఇనాందారు, 2.రక్షిత కవులుదారు, 3.అరక్షిత కవులుదారు, 4.శాశ్వతకవులుదారు, అనే నాలుగ్గు క్యాటగిరిలను చేశారు. వీళ్ళకి మాత్రమే అమ్ముకునే హక్కుల్ని అందులో కల్పించడం జరిగింది. అయితే కాలక్రమేణా ఓఆర్‌సి లు లేకుండానే అమ్మకాలు పెద్దఎత్తున సాగిపోయాయి. అలా కొనుగోలు చేసిన వ్యక్తులు, ఒరిజినల్ ఇనాం దారులనుంచి భూమిని కొన్న తరువాత చాలా కాలానికి కూడా ఆర్‌డిఓ కార్యాలయాలనుంచి "ఓఆర్‌సి" లను తీసుకుని, తమ కొనుగోళ్ళు చట్టబద్ధమని భ్రమిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఆయా ఇనాం భూముల అసలు పట్టాదారుల వారసులనేకచోట్ల..,తమ పూర్వీకులు అమ్మిన భూములపై కోర్టుల్లో కేసులు వేశారు. తాము మాత్రమే వారసులమని, ఈ కొనుగోళ్ళు చెల్లవని వాదించారు. దీంతో పెద్దఎత్తున వివాదాలు రేగాయి. విచిత్రమేమంటే ఒరిజినల్ ఇనాం దారులు వాళ్ళు తమ భూముల్ని "ఓఆర్‌సి" లేకుండా అమ్ముకోవచ్చని కొన్ని.,అబ్బే అలా వీలు లేదు.,"ఓఆర్‌సి" పొందిన తరువాత మాత్రమే ఇతరులకు విక్రయించాలని మరికొన్ని..,ఇలా పరస్పర విభిన్న తీర్పులు హైకోర్టులోనే గతంలో వెలువడ్డాయి. ఎక్కడో కాదు మన తెలంగాణా హైకోర్టులోనే ఇద్దరు జడ్జిల బెంచ్ నుంచి ఇలాంటి పరిస్థితి ఎదురయింది. దీంతో ఇనాం భూముల అమ్మకాలకు సంబంధించి మరింత సందిగ్ధత నెలకొన్నది. తెలిసో తెలియకో కొనుగోలు చేసిన కుటుంబాలు మానసికంగా నలిగిపోయాయి. అనేక చోట్ల ఈ సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోవడంతో.,తెలంగాణా డిజిటల్ పాస్ పుస్తకాలకు కూడా నోచుకోలేదు. ఈ క్రమంలో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తాజా తీర్పు ఒకరకంగా సంచలనమనే చెప్పాలి. ఈ తీర్పులో ఏం చెప్పారంటే.,ఎవరైతే ఒరిజినల్ (పైన చెప్పిన 4 క్యాటగిరిలు) ఇనాం దారులు, తమ భూమి వాళ్ళ చేతుల్లో ఉన్నప్పుడే "ఓఆర్‌సి" తీసుకుని ఆ తర్వాత మాత్రమే విక్రయించాలని, ఈ ప్రక్రియ లేకుండా ఎవరైనా కొనుగోలు చేసేస్తే, ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు దారులకు "ఓఆర్‌సి" ఇవ్వరాదని తాజా తీర్పులో స్పష్టం చేశారు. అందువల్ల ఓఆర్‌సి లేకుండా ఎవరు కొనుగోలు చేసినా, అవి ప్రభుత్వ భూములుగానే పరిగణించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు. ఈ ఎన్‌ఓసి లు కేవలం ఒరిజినల్ ఇనాం దారుల వారసులకు మాత్రమే జారీ చేయాలని కూడా పేర్కొనడంతో సందిగ్ధతకు తెరపడింది.

# టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజీలపై మంత్రి సబిత సీరియస్

(మొదటి పేజీ తరువాయి..)

పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి మంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర వాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా 10వ తరగతి ప్రశ్నాపత్రాలు లీకేజీ కావడం పట్ల కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు అప్రమత్తం కావాలన్నారు. భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు తీసుకొంటే పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో దాదాపు 57 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని, ఒకరిద్దరు చేసిన తప్పిదాలతో పిల్లలు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని, పరీక్ష ప్రారంభించిన తర్వాత పేపర్ బయటకు వచ్చిందని, దీనివలన ప్రభుత్వానికి అనవసరంగా చెడ్డపేరు వస్తుందన్నారు. పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో అత్యంత కఠినంగా 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సెక్యూరిటీ టైట్ చేయాలని, పరీక్షా కేంద్రాల లోపలికి ఎవరికి సెల్‌ఫోన్లను అనుమతించరాదని, జిల్లా కలెక్టర్లు, తహశీల్దార్లు సైతం సెల్‌ఫోన్లు తీసుకొని వెళ్లవద్దని తెలిపారు. జవాబు పత్రాల రవాణా సమయంలో స్థానిక పోస్టల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని, మిగిలిన 4 పరీక్షలు సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పోలీసుల ఆధ్వర్యంలో అదనపు పెట్రోలింగ్ చేయాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులపై అత్యంత కఠినంగా శిక్షిస్తామని, విద్యాశాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్, డీఈవో సహా ఎవ్వరికీ సెల్‌ఫోన్ అనుమతించడం లేదన్నారు. వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని తనిఖీలు చేస్తున్నట్లు, పంచాయితీ కార్యదర్శి, మున్సిపల్ సిబ్బందితో పరీక్షా కేంద్రం పరిసరాల్లో అప్రమత్తంగా ఉంటున్నట్లు, ఎంపీడీవో, తహశీల్దార్లు పరీక్షా కేంద్రాల సందర్శన చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ.. పటిష్టమైన బందోబస్తు చేపడుతున్నట్లు, ఓపెన్ ఏరియా ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నట్లు, పేపర్ల రవాణాకు గట్టి బందోబస్తు చేపడుత్నుట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ, అదనపు డీసీపీ ఏఎస్పీ బోస్, ఏసీపీలు గణేష్, బస్వారెడ్డి, రెహ్మాన్, ప్రసన్న కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా సరళిని పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ పట్టణంలో మంగళవారం నాడు నిర్వహించిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమశాఖ పాఠశాల సెంటర్ ఎ, సెంటర్‌బి, సెయింట్‌పాల్స్ హైస్కూల్, స్టేషన్‌రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్షా సరళిని కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, తాగునీరు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మాస్‌కాపియింగ్ జరగకుండా చూడాలని పరీక్షా కేంద్రాలకు ఇతరునుల ఎట్టిపరిస్థితుల్లో అనుమతించవద్దని, సెంటర్లలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని పరీక్షా విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన ఆదేశించారు. అలాగే అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ పట్టణంలోని ఏకశిల హైస్కూల్, పెంబర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు.





## చిరుధాన్యాలతో వంటల ప్రదర్శన



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
పోషణ పక్వాడలో భాగంగా టేకులపల్లి మండలం తావుర్యాతండా, తడికలపూడి పంచాయతీ లెవల్లో సీడీపీవో కె.ఎం.తార ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. పోషణ దివాస్, చిరుధాన్యాలతో వంటల ప్రదర్శన, సీమంతాలు, అన్న ప్రాసన, మొదలైన కార్యక్రమాలని ఘనంగా నిర్వహజించారు. కార్యక్రమంలో తావుర్యాతండా సర్పంచి రమేష్, తడికలపూడి సర్పంచి ఊకె నరసమ్మ, ఏసీడీపీవో అరుణకుమారి, సూపర్వైజర్ జి.లక్ష్మి, ఐసీఈసీ సారిక, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:**



ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానికంగా కలకలం సృష్టిసోనతంది. మండలంలోని జెడ్పీ హైస్కూల్ ఎదురుగా నివాసం ఉంటున్న పెనుమల ప్రభాకర్, సుశీల దంపతుల కుమార్తె ప్రియాంక (18) హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లోని ఎక్సెల్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతోంది. కాలేజీ హాస్టల్‌లో ఉంటూ నీట్ కోచింగ్ తీసుకుంటోంది. చదువులో ఒత్తిడి కారణంగా సోమవారం రాత్రి 10 గంటల సమయంలో హాస్టల్ నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై విద్యార్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మృతి చెందిందని వైద్యులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తండ్రి చిరు ఉద్యోగి, తల్లి సుశీల చంద్రుగొండలో ఏఎన్ఎంగా ఉద్యోగం చేస్తున్నారు.

## అక్రమ టేకు దుంగలు స్వాధీనం



**కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో కె.ప్రభాకర్‌రెడ్డి అనే వ్యక్తి ఇంటి పెరట్లోని గడ్డివాములో దాచి ఉంచిన సుమారు 12 అడుగులు గల ఆరు టేకు దుంగలు దొరికినట్లు ఫారెస్ట్ అధికారిణి నాగమణి తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 40 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామ సమీపంలో గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లనుదుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు సోమవారం రాత్రి దాడి చేసి పట్టుకున్నారు. గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు అన్న సమాచారంతో దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు ఈ దాడులు నిర్వహించి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయానికి తరలించారు.

## ఎంజెపల్లిలో విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**కామేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
ముచ్చర్ల, జాస్తిపల్లిలో ఉన్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అనంతరం మంగళవారం చల్లటి మజ్జిగను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లెంపాటి శ్రీనివాసరావు, మల్లెంపాటి నర్సింహారావు, నిఖిలి కళావతి, బత్తుల పుల్లయ్య,దేవేండ్ల రామకృష్ణ, తంబళ్ళ రమేష్, పాల్గొన్నారు.వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మజ్జిగను పంపిణీ చేసి దాతృత్వంను చాటుకోవడం అభినందనీయం అన్నారు.

## సీపీఐ సభ్యురాలు రాములమ్మ మృతి



**చింతకాని, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**
కోమట్లగూడెం సీపీఐ పార్టీ గ్రామ సభ్యురాలు మాచర్ల రాములమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలుసుకొన్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కోమట్లగూడెం గ్రామంలో అంకితభావంతో రాములమ్మ పనిచేసిందన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, పార్టీ ఇచ్చే ప్రతి పిలుపులో చురుకుగా పాల్గొనేదని, తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగిన రాములమ్మ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. రాములమ్మ మరణం సీపీఐ కోమట్లగూడెం గ్రామశాఖకు తీరనిలోటన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే మనం అమరులకిచ్చే నిజమైన నివాళజ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సర్పంచ్ వేమిరెడ్డి తిరుపతమ్మ, శాఖ కార్యదర్శి వేముల జానకిరాములు, నాయకులు వేమిరెడ్డి సీతారామిరెడ్డి, అవులూరి రామిరెడ్డి, అవులూరి బక్కిరెడ్డి, వేమిరెడ్డి క్రిష్ణారెడ్డి, రాములమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంధ్యారాణి మృతికి పలువురి నివాళులు



**వైరా, ఏప్రిల్04,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్ నివాసి ప్రముఖ స్వీట్‌షాప్ నిర్వాహకులు మాజేటి బాబూరావు భార్య మాజేటి సంధ్యారాణి(65) సోమవారం రాత్రి అనారోగ్యంతో ఖమ్మంలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ నందు మరణించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. సిపిఎం సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, మాడపాటి మల్లికార్జునరావు, కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు సంధ్యారాణి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొడుమూరి పద్మ, కొటేరు మాధవి, అనుమోలు రజిత, బోగి నాగమణి, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**చండ్రుగొండ, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి... మద్దుకూరు గ్రామానికి చెందిన పత్తిపాక వెంకటేశ్వర్లు తన ద్విచక్రవాహనంపై మరో వ్యక్తితో కలిసి చండ్రుగొండలోని తహసీల్దార్ కార్యాలయం వైపు నుంచి జాతీయ రహదారిపైకి వచ్చే క్రమంలో డివైడర్‌ను క్రాస్ అవుతుండగా విజయవాడ నుంచి కొత్తగూడెం వైపు వెల్తున్న కారు అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పత్తిపాక వెంకటేశ్వర్లుకు రెండు కాళ్ల విరిగిపోగా, వెనుక కూర్చున్న వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. ఇరువురిని 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు ప్రమాదానికి కారణమైన కారు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.

# నేరాలు-దారుణాలు



## కంటివెలుగు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం అందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం అదృష్టమన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కంటివెలుగు పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు మండలంలో పంట నష్టం, కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కొమరారం కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని, కొమరారం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని, మాణిక్యారం రోడ్డు నుంచి బోయితండా వరకు ఉన్న రోడ్డు మరమ్మతులు చేయాలని, కొమరారం గ్రామంలో నిలిచి పోయిన సైడ్ డ్రైన్ పనులు పూర్తి చేయాలని, కొమరారం గ్రామంలోని గొల్లబజార్‌లో ఉన్న శిథిలమైన కల్వర్టును నిర్మాణం చేయించాలని, షెటిల్ ఇండోర్ కోర్టు నిర్మించాలని, అకాల వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు సంపూర్ణ సర్వే చేయించి పరిహారం అందించాలన్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పూనెం కుమార్, సర్పంచి నాలి కృష్ణవేణి, నాయకులు వెంకటాద్రి, శంకర్, శాంతారావు, కోటేష్, దేవా, కిషన్ పాల్గొన్నారు.

## దసరా చిత్రంలో అంగన్వాడీలను అవమానపర్చారు




**ఇల్లెందు, ప్రభాతవార్త :**
దసరా చిత్రంలో అంగన్వాడీలను అవమాన పరిచే విధంగా ఉన్న సన్నివేశాన్ని తొలగించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఇల్లెందులోని కళాంజలి సినిమా థియేటర్ ముందు ధర్నా చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను అవమాన పరిచే విధంగా చిత్రంలో చిత్రీకరించడం విడ్డూరమని సీఐటీయూ జిల్లా నాయకుడు కృష్ణ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అనేక సేవలు అందిస్తున్న వారిని అవమానించే విధంగా దసరా చిత్రంలో సన్నివేశాలు చిత్రీకరించడంపై మండి పడ్డారు. వెంటనే తొలగించాలని కోరుతూ సెన్సార్ బోర్డును ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ కె.మరియా, వి.యాకమ్మ, ఎస్‌కె ఫాతిమా, కె.వెంకటమ్మ, మాధవి, డి.దేవేంద్ర, ఎల్లబాయి తదితరులు పాల్గొన్నారు.




# దళితుల జీవితాల్లో నూతన కాంతులు

**-మణుగూరులో దళిత బంధు యూనిట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 4: అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, దళిత బంధు పథకంతో సీఎం కేసీఆర్ దళితుల జీవితాల్లో నూతన కాంతులు నింపారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం సమితిసింగారం గ్రామంలో కోదాడ శివకేశవులు అనే లబ్ధిదారుడి దళిత బంధు యూనిట్ టైలరింగ్ షాప్ ప్రారంభించి మాట్లాడారు. దళిత బంధు పథకం ద్వారా అశోక్ లైలాండ్ వాహనంతోపాటు టైలరింగ్ షాప్‌ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడు దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. దళితబంధు పథకం ద్వారా ఒక్క రూపాయి బ్యాంక్ లోన్ లింకేజీ లేకుండా నేరుగా లబ్ధిదారుడి అకౌంట్‌లోకి రూ.10లక్షలు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల అధ్యక్షులు ముత్యం బాబు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆర్.వెంకటరెడ్డి, జావీద్‌పాషా, సృజన్, రాజు, రవి, రాజ్‌కుమార్, ప్రభుదాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని తహశీల్దార్‌కు వినతి

అశ్వాపురం,ఏప్రిల్04,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల రుణమాఫీని ఏకకాలంలో చేపట్టి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టీజేఎస్ నాయకులు తహశీల్దార్ ఎం.ఎ రాజుకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంలో ప్రధానంగా ఇటీవల అకాలవర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని,కౌలు రైతులకు రైతుబంధు, ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు.అసెంబ్లీ సాక్షిగా రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని కేసీఆర్ ప్రకటించి నెలలు గడుస్తున్నా ఆచరణకు నోచుకోలేదని,బ్యాంకర్లు రైతులకు నోటీసులు జారీచేయడంతో రైతుల మనోస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం వున్నట్లు పేర్కొన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి, పిప్పళ్ళ శ్రీనివాస్,కామిరెడ్డి వెంకన్న,ఆకిట శైలజ,కాశబోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్**

కరకగూడెం,ప్రభాతవార్త:



బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు.. కరకగూడెం మండలం రేగుళ్ల గ్రామానికి చెంది కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి గోగు గురుమూర్తి అనారోగ్యంతో అటీవల మృతిచెందాడు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ గాంధీ మంగళవారం ఇక్బాల్‌హుస్సేన్ ఆధ్వర్యంలో బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మలకు రూ.3వేలు,50 కేజీల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుమూర్తి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుని అన్నారు.ఈ కార్యక్రమంలో చందా వెంకటరత్నమ్మ, రామారావు, శ్రీను, సయ్యద్ ఉమర్ తధితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేయాలి

**-సింగరేణి జీఎంకు టీబీజీకేఎస్ బ్రాంచి నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 4: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 2022-23 వార్షిక లక్ష్యాన్ని అధిగమించి ఏరియా కీర్తి ప్రతిష్టలు మరింతగా పెంచిన కార్మిక వర్గానికి స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, డీ.వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, బానోతు కృష్ణ, మునిగల రమేష్, సీహెచ్ అశోక్, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సాంబశివరెడ్డికి గురుదేవోభవ అవార్డు

మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 4:



మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు అందిస్తున్న విశిష్ట సేవలకుగాను మణుగూరు శ్రీవిజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ సప్పిడి సాంబశివరెడ్డికి అమరావతి నేషనల్ ఒలంపియార్డు పౌండేషన్ ఆధ్వర్యంలో గురుదేవోభవ అవార్డును అందజేశారు. మంగళవారం విజయవాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ వృత్తిలో అందించిన సేవలకు గాను గుర్తించి ఈ అవార్డులు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన సప్పిడి సాంబశివరెడ్డిని ఎంపిక చేసి గురుదేవోభవ ఉత్తమ సేవా అవార్డు అమరావతి నేషనల్ ఒలంపియార్డు పౌండేషన్ సంస్థ నిర్వహకులు అందజేసినట్లు ఆయన తెలిపారు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతం మణుగూరుకు చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు సాంబశివరెడ్డి అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు ఆయనకు పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పినపాక గ్రామానికి చెందిన తోకల వీరబాబు(55) ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం జిల్లా డిసిసి అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పూనం వెంకటేష్, ఎండి.యాకూబ్‌భాషా, యాలం బుచ్చిబాబు, బొడ తిరుపతయ్య, కోడిరెక్కల వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు

**మణుగూరులో పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఐ ముత్యం రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 4:



పదోవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మణుగూరు సీఐ ముత్యం రమేష్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టెన్త్ క్లాస్ పరీక్ష కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పరీక్ష కేంద్రాల నిర్వహకులు సూచించారు. మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో తనతోపాటు ఇద్దరు ఎస్సైలు, సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నట్లు, ఆయా పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయడంతోపాటు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్న తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయండి

**-ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే రేగా కాంతారావు**

పినపాక, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగళవారం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీపై ఈ మధ్య కాలంలో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపును అడ్డుకోలేరని రేగా అన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో దుమ్ముగూడెం మండలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీపీ రేసులక్ష్మి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వరరావు, సోడె జ్యోతి, భూక్యా చందు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుర్కరి శ్రీకాంత్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పేదకుటుంబాలకు ఆరోగ్యభరోసా సిఎంఆర్ఎఫ్

## -రూ.8.11లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో 'లింగాల'



*మధిర,ఏప్రిల్4(ప్రభాతవార్త)*

పేద మద్యతరగతి వర్గాల ప్రజలకు సంక్షేమపథకాల అమలుతో పాటు ఆరోగ్యపరంగా భరోసాను రాష్ట్రప్రభుత్వం,ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పిస్తున్నారని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. మంగళవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సిఎంఆర్ఎఫ్ నిధులనుండి మంజూరైన రూ. 8.11,500ల చెక్కులను ఆయన లబ్దిదారులకు పంపిణీచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు ఆరోగ్యసమస్యలు తలెత్తి ఆర్ధిక ఇబ్బందులతో చికిత్సలు పొందిన వారికి ఆర్థికతో డ్పాటును అందించేం దుకు గతం కంటే భిన్నంగా తొమ్మిదేళ్ళుగా ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటుచేసి సహాయాన్ని అందిస్తూ ఆకుటుం బాలకు భరోసాను కల్పించడం జరుగుతున్న దన్నారు. మన నియోజకవర్గంలో కూడా వేలాదిమందికి ఈస్కీం కింద లబ్దిచేకూరిం దన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికై కృషిచేస్తున్న బిఆర్ఎస్‌పార్టీని, సిఎం కెసిఆర్‌ను ప్రజలు ఎన్నటికి మరిచిపోరన్నారు. ఈకార్యక్రమంలో మండల,పట్టణ పార్టీ బాద్యులు రావూరిశ్రీనివాసరావు, బొగ్గులభాస్కర్‌రెడ్డి, కనుకూ రివెంకటేశ్వరరావు, అరిగెశ్రీనివాసరావు, నాయకులు రంగిశెట్టికోటేశ్వరరావు, బిక్కప్రసాదరావు, కరివేదసు ధాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఆత్కూర్‌లో గడపగడపకు :**

గడపగడపకు బిఆర్ఎస్- కెసిఆర్ సంక్షేమం పేరుతో నియోజకవర్గంలో కొనసాగుతున్న కార్యక్రమంలో బాగంగా మంగళవారం మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ గ్రామసర్పంచ్ అబ్బూరిసంధ్యారాణితో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో పలుకుటుంబాలతో మాట్లాడిన ఆయన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలుపై ఆరాతీసారు. అలాగే గ్రామంలో అభివృద్ధిపనులు, మౌళికవసతుల కల్పన లపై ఆయన ప్రజాభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్రప్రభుత్వం బంగారుతెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రతిపల్లెను ప్రగతివైపుకు నడిపించేందుకు చేస్తున్న ప్రణాళికయుతమైన చర్యలు దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రబాగాన నిలుపుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దేశానికే ఆదర్శవంతమైన పాలనను అందించే దిశగా వేస్తున్న అడుగులకు ప్రతి గ్రామ ప్రజల మద్దతుతోడవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్‌యూత్ నాయకుడు అబ్బూరిరామన్, గ్రామకమిటి నాయకులు,పలువురు పాల్గొన్నారు.

## రెండోరోజు టెన్త్‌పరీక్ష ప్రశాంతం

*మధిర,ఏప్రిల్4(ప్రభాతవార్త)*

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమైన పదోవతరగతి పరిక్షలలో బాగంగా రెండవరోజు మంగళవారం హింది పరిక్ష మధిర మండలంలో ప్రశాంతంగా జరిగింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో పరిక్షా ప్రశ్నాపత్రాల లీకుల సంఘటనలు వెలుగుచూసిన నేపధ్యంలో జిల్లా కలెక్టర్, పోలీస్‌కమీషనర్‌ల ఆదేశాల మేరకు మంగళవారం పరిక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్‌బందోబస్తును నిర్వహించారు. ఇన్విజిలేటర్లతో పాటు కేంద్రంలోని ఇతర ఉపాధ్యాయుల వద్ద కూడా మొబైల్‌ఫోన్‌ను అందుబాటులో లేకుండా కేంద్రాల పర్యవేక్షకులు చర్యలు చేపట్టారు. మధిర సర్కిల్ పరిధిలోని మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లోని పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసారు. అలాగే మధిర సిఐ ఒడ్డేపల్లి మురళి నేతృత్వంలో ఎస్‌హెచ్‌వోలు పరిక్షా కేంద్రాలను తనిఖీలు చేసారు. మధిర పట్టణంలోని పలు సెంటర్లను స్వయంగా సిఐ, పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్‌లు పర్యవేక్షించారు. పట్టణంలోని టివిఎం ఉన్నతపాఠశాల, సిపిఎస్ ఉన్నతపాఠశాల, హరిజనవాడ ఉన్నతపాఠశాల, బాలికల ఉన్నతపాఠశాల, సిరిపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో పరిక్షా కేంద్రాలను ఏర్పాటుచేసారు. నిబంధనల మేరకు విద్యార్థులు పరిక్షా కేంద్రాలకు గంటముందుగానే చేరుకున్నప్పటికీ ఐదు నిమిషాల నిబంధన మేరకు అనుమతించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. పరిక్షా కేంద్రాలలో



ప్రాథమికవైద్యసేవలు, తాగునీరు,మరుగుదొడ్ల సౌకర్యాలను ఏర్పాటుచేసారు. మధిర మండలంలో 1037మంది విద్యార్ధులు పరిక్షకు హాజరుకావాల్సి ఉండగా, 5గురు, ఎర్రుపాలెం మండలంలో 514మంది విద్యార్ధులకు గాను 3గురు గైర్హాజరైనట్లు మండలాల ఎంఇవో వై.ప్రభాకర్ తెలిపారు.

## క్షయవ్యాధిపై అవగాహన అవసరం

*మధిర,ఏప్రిల్4(ప్రభాతవార్త)*

క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యంగా చేపడుతున్న ప్రభుత్వ, వైద్యశాఖ కార్యక్రమాలను వినడం తెలుసుకోవడం ద్వారా వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉన్నదని వైధ్యాధికారి పృధ్వి అన్నారు. మంగళవారంప్రధానమంత్రి టిబి ముక్త్‌భారత్ కార్యక్రమంలో బాగంగా దెందుకూరు పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఇల్లూరు, మహాదేవపురం, గ్రామంలో హెల్త్ ఎడ్యూకేటర్ లంకాకొండయ్యతో కలిసి క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టిబి వ్యాధిబారిన పడిన వారు అలాగే లక్షణాలు కలిగిన వారికి ప్రత్యేకంగా పరిక్షలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ఉచితంగా మందులను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం వైద్యసేవలను అందించేవిధంగా చేపడుతున్న చర్యలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎటువంటి ఆనారోగ్యసమస్యలు వచ్చినా



స్థానికంగా ఉన్న పిహెచ్‌సిలో పరిక్షలు చేయించుకోవాలని డా.పృధ్వి కోరారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ బంగారమ్మ, పిహెచ్‌సి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్

*కామేపల్లి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షలను అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి, ట్రైనీ కలెక్టర్ రాధికగుప్తా మంగళవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, సిబ్బంది పనితీరు, విద్యార్థుల హాజరు, పోలీస్ బందోబస్తు, వేసవికాలం దృష్ట్యా విద్యార్థులకు కల్పించిన సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పలు సలహాలు, సూచనలు సిబ్బందికి చేశారు.పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.కాగా మండలంలో 2వ రోజు నిర్వహించిన హింది పరీక్షకు విద్యార్థులందరూ హాజరు కావడం జరిగింది. అదే విధంగా మండల అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ కూడా కామేపల్లి, ఎంజేపల్లిలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.అలాగే స్క్వాడ్ డ్యూటీగా జిల్లా నుంచి సీఎంవో కె.రవికుమార్ కూడా పరీక్ష కేంద్రాలని తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## కామేపల్లి పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్‌వో

*కామేపల్లి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ బి.రాంబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు.అనంతరం గర్భిణీ స్త్రీల ప్రసవాలను, ల్యాబ్‌లో చేస్తున్న పలు పరీక్షలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్లు నెల్లూరి చందన,జి.శిరీష ఆరోగ్య కేంద్ర నిర్మాణం గురించి, మరమ్మత్తుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎ రమణ, ఫార్మాసిస్ట్‌లు కొత్తపల్లి కృష్ణారావు, సిరాజ్ బేగం, ల్యాబ్ టెక్నిషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు,ఆయుష్ విభాగం శంకర్, ధనంజ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలు పరిశీలన



*బోనకల్, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త) :*

బోనకల్ మండలం ఆల్లపాడు గ్రామంలో పంట నష్టం పరిహార క్రాప్ బుక్ చేసిన పంట పొలాలను మంగళవాంర పరిశీలించిన సీఈవో ఇంజం అప్పారావు ఆళ్ళపాడు గ్రామంలో పంట పొలాలను పరిశీలించి క్రాప్ బుక్ చేసుకున్న రైతులతో క్రాప్ బుక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, మాజీ సర్పంచ్ పారా లక్ష్మీనారాయణ, ఎండీవో వేణుమాదవ్, ఎంపీడీవో వెంకటరామశాస్త్రీ, పంచాయితీ కార్యదర్శి పరశురాం, రైతుల షేక్ జానీ, షేక్ ఉద్దండ్డు సాహెబ్, అనుబోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా



*కామేపల్లి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంను అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా సంయుక్తంగా మంగళవారం పరిశీలించారు. మహిళల హాజరు, వైద్యులు, సిబ్బంది అందజేస్తున్న సేవలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.సిబ్బందికి పలు సలమాలు, సూచనలు కూడా చేశారు. అందుబాటులో లభిస్తున్న ఉచిత వైద్య సేవలను మహిళలు ప్రతి మంగళవాంర వచ్చి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవీఎస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ఎల్‌టీ కల్లూరి ఉమామహేశ్వరరావు, ఫార్మసిస్టులు సిరాజ్‌బేగం, కొత్తపల్లి కృష్ణారావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా కామేపల్లి పీహెచ్‌సిని 24గంటల వైద్యశాలగా సత్వరమే ఏర్పాటు చేసి ప్రజలకు ముఖ్యంగా రోగులకు 24గంటలు వైద్య సేవలు డాక్టర్లు, సిబ్బంది అందించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలికి లిఖిత పూర్వకంగా విన్నవించారు.108 వాహనం కూడా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు నిర్వహించి మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని, అన్ని చర్యలను చేపట్టాలని కోరారు.

## టెన్త్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన స్పందించాలి

*కామేపల్లి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):*

పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నిన్న వికారాబాద్ జిల్లా నేడు వరంగల్ జిల్లాలో 10వ తరగతి పరీక్ష పేపర్ లీక్ జరిగిందని పీడీఎస్‌యు డివిజన్ అధ్యక్షులు సతీష్ విమర్శించారు పరీక్షలు ప్రారంభం అయి 10నిమిషాలు కూడా కాకుండానే బయటకు రావడం అంటే ఉద్దేశ్య పూర్వకంగానే లీక్ చేశారేమో అని అనుమానం వ్యక్తం అవుతుందని, వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టడం వంటి విషయాలను చూస్తే ప్రణాళిక బద్దంగానే పేపర్ లీక్ చేసారేమో అనే సందేహాలు కలుగుతున్నాయన్నారు. పేపరు లీక్‌కు విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



అటవీశాఖలో వివిధ స్థాయిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ సమస్యలను ఎదుర్కొంటున్న అటవీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించింది. ఈ మేరకు మంగళవారం ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించడంతో అటవీ ఉద్యోగులు సంబురాలు జరుపుకున్నారు. ఒక ఉద్యోగి మరణిస్తే రూ.30 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు , శాశ్వత వైకల్యం కలిగిన వారికి రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు, గాయపడిన ఉద్యోగులకు రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో భద్రాద్రి సర్కిల్ ఎఫ్ఆర్‌డీఎస్ అసోసియేషన్ తరపున సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో అటవీ అధికారులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం తహసిల్దార్ సస్పెండ్

**-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

విధుల పట్ల నిర్లక్ష్యం, నిర్లిప్తత, భూమి బదలాయింపు ఉల్లంగిస్తూ గిరిజనేతరులకు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసిన అంశంపై దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్‌రావును విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. దుమ్ముగూడెం మండలంలో 18 మంది గిరిజనేతరులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేయడంతో తహసిల్దార్‌పై ప్రజాప్రతినిధులు, ప్రజలు చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. సస్పెండ్ చేసిన తహసిల్దార్ చంద్రశేఖర్‌రావును భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సస్పెన్షన్ అమలులో ఉన్న కాలంలో అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళుటకు అనుమతి లేదని కలెక్టర్ ఆదేశించారు.

## అన్నె అన్నపూర్ణమ్మను పరామర్శించిన డా.తెల్లం వెంకట్రావు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి బంధువు అన్నె అన్నపూర్ణ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్సలు పొందుతున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు సీతారాం పురం గ్రామంలోని అన్నపూర్ణమ్మను మంగళ వారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎం.డీ.నవాబ్, తోట రమేష్, మున్నా, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## పోతురెడ్డిపై పొదెం చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని, డాక్టర్ శంకర్ నాయక్**

**- కుల వివక్షత చూపుతున్న పొదెం వీరయ్య**

**- సేవ్ కాంగ్రెస్‌ని సెల్ కాంగ్రెస్ చేస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే**

**- ఈ నెల 9న గాంధీ భవన్‌లో నిరసన దీక్ష**

*కొత్తగూడెం, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు, మండల అధ్యక్షుడు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్, డాక్టర్ శంకర్ నాయక్, మణుగూరు మండల అధ్యక్షుడు గురజాల గోపి తదితరులు మాట్లాడుతూ... జిల్లా డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేస్తున్న నిరంకుశ పాలన, ఒంటెదునద పోకడ, ఏఐసీసీ, పీసీసీ ఆదేశాలను తుంగలో తొక్కుతూ చేస్తున్న దౌర్జన్యాలకు నిదర్శనం మొన్న పోయిన నెల 31న పోతురెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని పినపాకలో జరగుతున్న రాజకీయ కోసం మాట్లాడాలని వీరయ్య భద్రాచలం క్యాంపు కార్యాలయం పిలిపించి నీవు నాతో, నా వర్గంతో మాత్రమే ఉండాలని, వేరే వర్గం వారితో తిరగొద్దు అని హెచ్చరించారు. దానికి శ్రీనివాసరెడ్డి నాది ఏ వర్గం కాదు కేవలం కాంగ్రెస్ పార్టీ నా వర్గం అని వీరయ్యకు సమాధానం చెప్పారు. దానికి కోపంతో శ్రీనివాసరెడ్డిపై దౌర్జనంగా కొట్టాడు. తన అనుచరులను పక్కన పెట్టుకొని నాపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. నాన్ ట్రైబ్ అనే నెపంతో అమ్మ, అక్క, చెల్లి అనే బేదం లేకుండా ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ తిట్టడం ఎంత వరకు సబబు, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరెడ్డి అను నిత్యం కష్టపడి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడు. ఆ పార్టీ ఆదేశానుసారం ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటూ ముందుకు సాగుతున్నాడు. ఇలా పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిపై దౌర్జన్యాలు, బూతు పురాణం కానుకగా ఇవ్వడం ఎంత వరకు కరెక్టు వీరయ్య అని వారు ఎద్దేవ చేశారు. ఇల్లెందు మండల పార్టీ అధ్యక్షుడు పోచం వెంకటేశ్వర్లు, ములకలపల్లి మండల అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు, మణుగూరు గురజాల గోపి, కరకగూడెం మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, అశ్వారావుపేట ఎంపీటీసీ వేముల భారతిలపై వీరయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలు అందరికీ తెలిసిందేనని, మారుతాడని అనుకుంటే ఫలితం లేదని అన్నారు. 500 మందితో ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిరసన దీక్ష చేపట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం కాంతారావు, బొలమూరు రాజు, రవీందర్‌రెడినడ, చందా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తోగ్గూడెంలో ఎడవల్లి హాత్ సే హాత్ జోడో యాత్ర

*పాల్వంచ, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



ఏఐసీసీ, పీసీసీ పిలుపులో భాగంగా హాత్ సే హాత్ జోడో యాత్ర పాల్వంచ మండలం తోగ్గూడెంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలను వివరిస్తూ కరరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ... సామాన్య ప్రజల గోస పట్టని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు, అధిక ధరల రూపంలో ప్రజలను హింసిస్తున్నారన్నారు. మోసపూరిత కేసీఆర్ సర్కార్ అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, అసంపూర్తిగా సాగునీటి ప్రాజెక్టులను వదిలిపెట్టి కాళేశ్వరం రూపంలో లక్ష కోట్ల రూపాయలను దండుకుందని, పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పి అమాయక ఆదివాసీ బిడ్డలను మోసం చేసిందని, పేదలకు డబుల్‌బెడ్‌రూంలను ఇవ్వకుండా కంటితుడుపు చర్యగా అక్కడక్కడ 10, 20 నాసిరకంగా ఇళ్లను మాత్రమే ఇచ్చిందని, ధరణి పేరుతో రైతులను దగదగా చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అర్థకాని పన్నులు, పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుని జీవితంపై పెనుభారాన్ని మోపుతున్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు అబాండాన్ని వేసుకొని ప్రజల దైనందిన జీవితాలను నాశనం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నగౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, రాము నాయక్, రాంమూర్తి, కృష్ణ, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మానవ మనుగడ కోసం పంచ సిద్ధాంతాలను అవలంభించాలి

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



ప్రపంచ మానవ మనుగడ కోసం పంచ సిద్ధాంతాలను అవలంభించిన గొప్ప సిద్ధాంతి మహావీర్ అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్ మహావీర్ జయంతి వేడుకల సందర్భంగా హన్మకొండలోని అగ్గలయ్య గుట్ట జైన్ మందిరంను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహావీర్ జయంతి వేడుకలను యావత్ ప్రపంచ వ్యాప్తంగా, ఘనంగా, వైభవంగా ఎంతో భక్తి శ్రద్దలతో ప్రజలందరు జరుపుకొని శుభదాయకమైన రోజు అన్నారు. చారిత్రాత్మకమైనటువంటి వరంగల్ నగరంలోని కాకతీయుల కంటే పూర్వమై ఇక్కడ జైన్లు సంచరించినట్లు ఆనవాళ్లు ఇక్కడ ఉన్నాయని, చరిత్రకారులు తెలియజేయడం జరిగిందని వరంగల్ జిల్లాలో అనేక చారిత్రాత్మకమైనటువంటి ప్రదేశాలు ఉన్నప్పటికి సమైఖ్య రాష్ట్రంలో అవి కనుమరుగయ్యాయని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత గొప్ప చరిత్రాత్మకమైనటువంటి ప్రదేశాలు ఉన్నప్పటికి సమైఖ్య రాష్ట్రంలో అవి కనుమరుగయ్యాయని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత గొప్ప చారిత్రాత్మకమైనటువంటి ప్రదేశాలను మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గుర్తించి ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అన్ని చారిత్రాత్మకమైనటువంటి కట్టడాలను ఆలయాలను పెద్ద ఎత్తున పునరుద్దరించి ప్రపంచ వ్యాప్తంగా తెలిసే విధంగా చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి రజినీకాంత్, మహావీర్ సంఘం అధ్యక్షులు ఠాకూర్ కిషన్‌సింగ్, కార్యదర్శి బుచ్చి రాజు, కోశాధికారి ఠాకూర్ నర్సింగ్‌భానుసింగ్, ఆడిటర్ తోట నాగరాజు, డైరెక్టర్ ఉమాశంకర్, మోతిసింగ్, తిరుపతి, నాగరాజు, దేవదాస్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలను సందర్శించిన కలెక్టర్

*ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలంలోని పలు గ్రామాలను కలెక్టర్ అనుదీప్ మంగళవారం సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమాలను పరిశీలించారు. అకాల వర్షాలకు పంట నష్టం జరిగినటువంటి ప్రాంతాలను సందర్శించారు. కొమరారం పంచాయతీ, బోయితండా సర్పంచ్ బానోత్ సంతు చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలను కలెక్టర్‌కు వినతి పత్రం ద్వారా సమర్పించారు. ఇటీవల కాలంలో అకాల వర్షాలకు ఎంతో మంది రైతులు చేతికొచ్చిన పంటను కోల్పోవడం జరిగిందని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. వెంటనే సర్వే బృందంతో సర్వే చేయించి పంట నష్టం ఎంత వరకు జరిగిందో అంచనా వేయించాలని కోరారు. ఒక నివేదికను పై అధికారుల దృష్టికి పంపించి రైతులకు తగు న్యాయం చేయించాలని కోరారు. అదే విధంగా కొమరారంలో గ్రంథాలయం ఏర్పాటుతో పాటు మినీ బస్టాండ్, మినీ బస్సులు ఏర్పాటు చేయాలని, ఆగిపోయిన రోడ్డు పనులను వెంటనే చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోతీలాల్, ప్రవీణ్, నరసయ్య, మాలు, భద్రయ్యలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘం బాధ్యతల స్వీకరణ

*కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 4:*



జిల్లాలో అతి పెద్దదైన కొత్తగూడెం న్యాయవాద సంఘం అధ్యక్షుడిగా రమేష్‌కుమార్ మక్కడ్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కోర్టు ఆవరణలోని లైబ్రరీ హాల్‌లో ఆయనతో పాటు నూతన కార్యవర్గం ఈ బాధ్యతలు చేపట్టింది. ఉపాధ్యక్షుడిగా దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శిగా రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శిగా కాసాని రమేష్, కోశాధికారిగా సంతోష్‌లాల్ సాహు, క్రీడా కార్యదర్శిగా పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శిగా యాసా యుగంధర్, మహిళా ప్రతినిధిగా మనోరమలు బాధ్యతలు చేపట్టారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు చేతుల మీదుగా ఎన్నికల అధికారి పలివెల సాంబశివరావు ధృవీకరణ పత్రాలను అందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని పాత కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మక్కడ్ మాట్లాడుతూ... న్యాయవాదుల సంక్షేమానికి అన్ని విధాలుగా అహర్నిశలు శక్తివంచన లేకుండా పనిచేస్తానని, తమ కార్యవర్గ సభ్యులు అందరికీ అన్ని వేళల్లో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. న్యాయవాదులకు హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నించి గృహ సమస్య పరిష్కారానికి, న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు వచ్చే విధంగా పనిచేసానతనని అన్నారు. అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, మునిగడప వెంకన్న, సాధిక్‌పాషా, ఆర్తీ మకనకడ్, శ్రీధర్, సునంద, సీనియర్ న్యాయవాదులు జలసూత్రం శివరాంప్రసాద్, ఉదయభాస్కర్‌రావు, రేపాక వెంకటరత్నం, రవిచంద్ర, పుల్లయ్య, లక్కినేని సత్యనారాయణ, పాల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## పేపర్ లీకులకు బాధ్యత ఎవరు..?

**- శివసేవారెడ్డి అరెస్టుపై ఆగ్రహం వ్యక్తం చేసిన నాగా**

*సుజాతనగర్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం నిరుద్యోగ, విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, ఇదేంటని ప్రశ్నించే వారిని ద్రోహులుగా అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి జైలుకు పంపుతున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డిని ప్రభుత్వం అక్రమంగా జైల్లో పెట్టిందని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు విమర్శించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటన తర్వాత వికారాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయిందని, దీనిపై పదవ తరగతి బోర్డు ముందు ఆందోళన చేసిన యూత్ కాంగ్రెస్ విషయంలో తప్పిదనాలను సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వం శివసేనారెడ్డిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా ఈ రోజు మళ్లీ వరంగల్‌లో హిందీ పేపర్ లీకేజీ అయిందని, అసలు ఈ ప్రభుత్వం లీకుల ప్రభుత్వం అని అన్నారు. వరుస లీకులతో ప్రజల జీవితాలతో, విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. వరుస లీకేజీలపై బాధ్యతవహించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శివసేనారెడ్డిని అరెస్టు చేసినంత మాత్రాన తమ యూత్ కాంగ్రెస్ పోరు ఆగదని, ఏడు రోజుల పాటు శివసేనారెడ్డిని రిమాండ్‌కు తరలించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కుట్రకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

# పేపర్ లీకేజీపై సీఎం కేసీఆర్ మౌనం వీడాలి

**- టీఎస్పీఎస్సీ కాదు.. పదవ తరగతి పరీక్షలు కూడా నిర్వహించలేని బీఆర్ఎస్**

**- బీఎస్పీ ఆధ్వర్యంలో పోస్టల్ ఉద్యమం**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



టీఎస్పీఎస్సీలో ప్రశ్నాపత్రాలు లీకై దాదాపు 20 రోజులు కావస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నోరు మెదపడం లేదని, వెంటనే ఆయన ఈ సంఘటనపై నోరు విప్పాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మౌనముద్ర వీడాలని చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన సీఎం కేసీఆర్‌కు రాస్తూ పోస్టల్ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 30 లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు జరిగిన అన్యాయం గురించి సీఎం కేసీఆర్ ఖచ్చితంగా ఒక ప్రకటన విడుదల చేయాలని, లేని పక్షంలో ప్రశ్నాపత్రాల లీకేజీలో కేసీఆర్ కుటుంబం పాత్ర ఉంటుందని భావించాల్సి వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని షిట్ అధికారులు పిలిపించి తూతూ మంత్రంగా స్టేట్‌మెంట్ రికార్డు చేసి పంపించారని, ఈ వ్యవహారంలో పాత్రధారులు, సూత్రధారులు బయటపడాలంటే టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించి ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కాన్ఫిడెన్షియల్ రూములోకి చైర్మన్ తప్ప ఇతరులకు ఎవరికీ అనుమతి ఉండరాదని, అలాంటిది ప్రశ్నాపత్రాలు ఎలా లీకైనట్లు చైర్మన్ చెప్పడం లేదని ఆరోపించారు. వెంటనే ఆయనను మీడియా ముందు ప్రవేశపెట్టాలని, మీడియాకు దొరకకుండా ముఖం చాటేస్తు తిరుగుతుంటే ఈ వ్యవహారంలో మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు స్పందిస్తున్నారని, అసలు స్పందించాల్సిన వ్యక్తినత స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇకనైనా స్పందించాలని, ఇంత జరిగినా అసలు ఏమీ జరగనట్లు, తనకు ఏమీ తెలియనట్లు సీఎం వ్యవహరించడం సరికాదన్నారు. ఈ విషయమై సీబీఐ, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపించాలని కోరారు. అదే విధంగా కనీసం పదవ తరగతి పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించలేని నిస్సహాయ స్థితిలో బీఆర్ఎస్ సర్కార్ ఉందని, విద్యార్థులు రాసిన జవాబు పత్రాలు కూడా భద్రపర్చలేని స్థితిలో ఉందని యద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో పవన్, రవి, శంషేర్‌సింగ్, ఇర్ఫాన్, సాయి, నాగుల రవికుమార్‌లు పాల్గొన్నారు.




## ఏజెన్సీ విద్యార్థులు బస్ సౌకర్యం కల్పించాలి

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు వెంటనే బస్ సౌకర్యం కల్పించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా కోరారు. మంగళవారం ఆయన కలెక్టర్‌కు ఒక ప్రకటనలో విన్నవించారు. జిల్లాలోని పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులు, బూర్గంపాడు మండలం ఉప్పుసాక కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్నారని, బస్సు సౌకర్యం లేకపోవడంతో నడిచి వెళ్తున్నారని, వెంటనే వారికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా యానంబైలు పాఠశాలలో 18 మంది విద్యార్థులు 3 కిలో మీటర్ల దూరంగా ఉన్న కిన్నెరసాని ప్రభుత్వ పాఠశాల పరీక్షా కేంద్రానికి వెళ్లి మండుటెండలో వస్తున్నారని, వారందరి కోసం వెంటనే బస్సును ఏర్పాటు చేయాలన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

*చుంచుపల్లి, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*



అధికారుల ఆదేశాల మేరకు భానుడి ప్రతాపానికి ప్రజలు, పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మండలంలోని రామాంజనేయకాలనీ పంచాయతీ ప్రధాన కూడలిలో సర్పంచ్ సరితజ్ఞానమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలో ప్రయాణం చేసి అలసిపోయి వస్తున్న ప్రయాణీకులకు, ప్రజలకు ఈ చలివేంద్రం ద్వారా వారి దాహాన్ని తీర్చడంలో చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఎంపీటీసీ ముక్తి సరస్వతి, వార్డు మెంబర్ శ్రీలత, నరసబాయ్, ఆటో యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు.

## పస్కా పండుగ ఘనంగా ఏర్పాటు చేసిన పాస్టర్ రామారావు

*ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:*

ఇల్లెందు మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీలో క్రిస్టియన్స్ మతస్తులు ఘనంగా పస్కా పండుగ జరుపుకుంటున్నారు. ఈ పండుగ ఉద్దేశాన్ని ప్రశంసిస్తూ రామారావు పాస్టర్ తన సందేశాన్ని భక్తులకు తెలియజేస్తున్నారు. చెడుమార్గాన్ని అనుసరించి దేవుని మార్గంలోని నడవాలని అదే ధర్మమని తెలియజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు వస్త్రాల పంపిణీ చేస్తూ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, రామారావు, జపానియా, ఉష, యశ్వంత్‌లు పాల్గొన్నారు.






## మంత్రి హరీష్‌రావుని కలిసిన భద్రాద్రి జిల్లా బీసీ సంఘం నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును మంగళవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ .. భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో తుమ్మల ఎత్తిపోతల పథకం కింద సుమారుగా 1800 ఎకరాలు సాగులో ఉండేవని, కానీ గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టులోని మూడు మోటర్‌లో కేవలం ఒక్క మోటర్ మాత్రమే పనిచేయడం వలన 800 ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని, మిగతా 1000 ఎకరాలు బీడు భూములుగా మిగిలిపోతున్నాయని, రైతులు వ్యవసాయాన్ని వదిలేసి సుతారీ పనులకు వెళ్తున్నారని, ఇరవెండి గ్రామం నుంచి ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థకు వాటర్ వెళుతుందని, అంతేకాకుండా ఆ సంస్థ వారు ఇరవెండి గ్రామాన్ని దత్తతా తీసుకున్నా కానీ రైతులకు ఏమీ లాభం చేకూరడం లేదని, ఈ 1000 ఎకరాలు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఎక్కువగా ఉన్నారని, కావున ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తుమ్మలఎత్తిపోతల పథకం మరలా పూర్వవైభవం పొందేలా చూడగలరని చిన్న సన్నకారు రైతులను ఆదుకోవాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.ఆర్.చందర్, చంద్రశేఖర్, కనకచారి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ సేవలు బంద్

**-వీఓఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**-ఏపిఎంకు సమ్మె నోటీసును అందజేసిన విఓఏలు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలోని వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు మంగళవారం ఐకేపీ ఏపీఎం నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీఓఏలకు సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారికి సిసిలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 16 వరకు అన్ని రకాల ఆన్లైన్ పనులు నిలిపివేస్తున్నట్లు వారు సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ఈనెల 17 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరావాదిక సమ్మె చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి, కమాల్.బి, నాగమణి, శివ, గాదే నాగమణి, పోచమ్మ, మండల విఓఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వ తేదీన సంత వేలం

బూర్గంపహాడన ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఈనెల 6వ తేదీన అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ సిరిపురపు స్వప్న, ఈవో సమ్మయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని షాపులు, సంత వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని, వేలంపాట గ్రామపంచాయతీ నియమనిబంధనలు అనుసరించి జరుగుతుందని వారు తెలిపారు.

## పల్లె పల్లెకు ఓబీసీ -ఇంటింటికి బీజేపీ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలోని బిజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు ఓబీసీ – ఇంటింటికి బిజేపీ కార్యక్రమ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజేపీ నాయకులు మాట్లాడుతూ .. బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని, బీసీలను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, మన రాష్ట్ర క్యాబినెట్‌లో ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారని, నిజానికి 8 మంది మంత్రులు ఉండాలని, బీసీ ఓట్లతో గెలిచి బీసీలకు మాయమాటలు చెప్పి బీసీలను అణగతొక్కాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీలకు కార్పొరేషన్ ద్వారా లోన్‌లు మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం, అవినీతి జరుగుతుందని, వెంటనే పారదర్శకంగా బీసీ కార్పొరేషన్ లోన్‌లు ఇప్పించాలని బీసీ బంధు పథకాన్ని అమలు చేయాలని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసిఆర్ అధిక జనాభా గల బీసీలను అభివృద్ధి చేయడంలో తీవ్ర వైఫల్యం చెందారని, రానున్న ఎన్నికల్లో బీసీలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, బీజేపీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, కార్యదర్శి ఆలెం సమ్మయ్య, యడవల్లి శేషగిరిరావు, చిడెం జగన్, మోహన్‌రావు, బోడిక సోమరాజు, పూసం సోమరాజు, రంగు లక్ష్మీనారాయణ, ఓబీసీ జిల్లా కార్యదర్శి పీసీ కేశవ, భద్రాచలం ఓబీసీ మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, సూరత్ సుదర్శన్, అలుగునూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీ++గ్రేడ్ సాధించడం పట్ల హర్షం

**-అభినందించిన విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మెటల్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ వేముల కామేశ్వరరావు, బోటనీ అధ్యాపకులు ఎస్.శ్యాంప్రసాద్‌లు సోమవారం రోజున ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మెటల్‌ని కలిసి కళాశాల సాధించిన బీ++ గ్రేడ్‌ను గురించి వివరములు తెలియపరచగా కమిషనర్ సంతోషం వ్యక్తం చేశారు. జాయిన్ డైరెక్టర్లు బి.రాజేంద్రసింగ్, జి.యాదగిరి, ఎకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డి.తిరువెంగళచారిలను కలిసి వారు అందించిన ప్రోత్సాహం తోడ్పాటు వలన కళాశాల సాధించిన గ్రేడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉన్నతాధికారులు కళాశాల సాధించిన గ్రేడు గురించి మాట్లాడుతూ.. ఏజెన్సీ ఏరియాలో ఈ గ్రేడు సాధించి తన గుర్తింపు నిలుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలోని ప్రతి ఒక్క సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## సీతమ్మసాగర్ నిర్వాసిత రైతులకు రూ.30లక్షల నష్టపరిహారం చెల్లించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీతమ్మ ప్రాజెక్టు రెండవ భూ సేకరణపై వచ్చిన తహసిల్దార్, ఆర్.ఐలకు సీతమ్మ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సీతానగరం గ్రామం వచ్చిన దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్.ఐ ఆదినారాయణలకు వినతిపత్రం అందిస్తూ ఈ సందర్భగా కొమరం దామోదర్‌రావు మాట్లాడుతూ .. సీతమ్మసాగర్ ప్రాజెక్టు రెండవ భూ సేకరణ సందర్భంగా నష్టపోతున్న రైతంగానికి ఎకరానికి రూ.30లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తుష్టి కామరాజు, పొడియం సురేష్, పొడియం వెంకటరమణ, వాగే ఖాదర్‌బాబు, గోపమ్మ, సమ్మక్క, వాడే చలపతి, ముత్యాలమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.



## ప్రజాచైతన్య పోరుయాత్రబహిరంగ సభను జయప్రదం చేయండి

**-సీపీఐ రాష్ట్ర నేత రావులపల్లి రాంప్రసాద్**

చర్ల, ప్రభాతవార్త :




ఈ నెల 14 నుండి చర్లలో ప్రారంభమయ్యే సీపీఐ ప్రజాచైతన్య పోరుయాత్ర ప్రారంభ బహిరంగ సభకు చర్ల మండల ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం చర్ల మండలం సీపీఐ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల విస్తృత స్తాయి సమావేశం మండల కార్యదర్శి నూప పోతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాంప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ .. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి సీపీఐ ప్రజాచైతన్య పోరుయాత్ర రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో యాత్ర ప్రారంభ బహిరంగ సభ జరుగుతుందని, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని, అనంతరం ఈ యాత్రలో బైక్ ర్యాలీ ఉంటుందని దీనిని కూడా జయప్రదం చేయాలని అన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షన, ప్రజావ్యతిరేక విదానాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు, సర్వే చేసిన ప్రతి పోడు భూమికి ఖచ్చితంగా పట్టాలు ఇవ్వాలని, వలస ఆదవాసీ గిరిజనులకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని, ఎస్టీలుగా గుర్తించాలని రైతు బంధు ఇవ్వాలని, దళిత బంధు అర్హులందరికి ఇవ్వాలని, లెనిన్ కాలనీ గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములన్నింటికి పట్టాలు ఇవ్వాలని, విద్యా, వైద్య, సౌకర్యాలు త్రాగునీరు, విద్యుత్, రహదారుల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ చర్ల మండల నాయకులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో బోట్ షికారు వేలంపాట ఖరారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో గోదావరి నదిలో బోటు షికారు నిర్వహించేందుకు మంగళవారం వేలంపాటలు నిర్వహించారు. పర్ణశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంపాటల్లో నలుగురు సభ్యులు డిపాజిట్లు చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. ఇందులో సవలం భద్రయ్య అనే వ్యక్తి హెచ్చు పాట దారుడిగా నిలిచి రూ.20,10,000లకు వేలంపాటను దక్కించుకున్నారు. ఈ వేలంపాట దక్కించుకున్న వ్యక్తి ఏప్రిల్ 2023 నుండి, మార్చి 31, 2024 వరకు గోదావరిలో బోటు షికారు నిర్వహించుకొనుటకు ఈ వేలంపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ముత్యాలరావు, స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, కార్యదర్శి జీ.ప్రసాదరెడ్డి, ఉపసర్పంచ్ వాగే ఖాదర్‌బాబు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంట నష్టం సర్వే వేగవంతం చేయాలి

## - పంట నష్టం వాటల్లిన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

క్షేత్రస్థాయిలో పంట నష్టం సర్వేలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కొణిజర్ల మండలం పల్లిపాడు, చింతకాని మండలం నాగిలిగొండ గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని, క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇటీవల అకాల వర్షాలు, వడగళ్ల వాన, ఈదురు గాలులతో జిల్లాలో జరిగిన పంట నష్టంపై ప్రాథమిక నివేదిక ననుసరించి రైతు వారీగా పంట నష్టం వివరాలు అంచనా వేసి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టం వివరాలపై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సర్వే చేపట్టి నివేదిక సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతు వారీగా, కౌలు రైతు వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని, సర్వేలో గుర్తించిన అంశాలను నిర్ణీత ప్రొఫార్మాలలో బ్యాంక్ అకౌంట్ వివరాలతో సహా పొందుపర్చాలని, పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి నష్ట పరిహారానికి మంజూరుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ఎన్ని ఎకరాలు సాగుచేసింది. పంట ఎన్ని రోజులయ్యింది, ఎంత మేర నష్టం జరిగింది అడిగి తెలుసుకుని, కౌలు రైతులకు నేరుగా వారి ఖాతాల్లోనే పరిహారం అందుతుందని, ఇప్పటి వరకు 8,958 రైతులకు సంబంధించి 10,716.05 ఎకరాల సర్వే పూర్తయ్యిందని అన్నారు. గింజ పూర్తిగా తయారవ్వలేదని, ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చేదని, అకాల విపత్తుతో దిగుబడి 15 క్వింటాళ్ల మేర మాత్రమే వస్తుందని రైతులకు కలెక్టర్‌కు తెలిపారు. ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారులు, సీపీవో శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, తహశీల్దార్ సైదులు, మంగీలాల్, ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఏడీ బాబురావు, మండల వ్యవసాయ అధికారి నాగయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## - మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. మంగళవారం రెండో విడత కంటి వెలుగులో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ జమలాపురం కేశవరావు పార్కు నందు కంటి వెలుగు శిబిరాన్ని మేయర్ నీరజ మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డివిజన్ వారీగా కంటి వెలుగు శిబారాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతిఒక్కరూ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి అద్దాలు అందజేయడంతో పాటు ఆపరేషన్ అవసరమైతే ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సత్యవతి, మల్లయ్య, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

## - చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ విష్ణు ఎస్. వారియర్

ఖమ్మం క్రైం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం రూరల్ మండల పరిధిలోని వెంకటగిరి క్రాస్‌రోడ్ చెక్‌పోస్ట్‌ను సీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న చెక్‌పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ముందస్తు సమాచారంతో అక్రమ రవాణాను కట్టడి చేయాలని అన్నారు. అదేవిధంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా ఉండడంతో పాటు అక్రమ స్మగ్లింగ్‌కు, మాదక ద్రవ్యాలు, నిషేధిత ఉత్పత్తుల అక్రమ రవాణాను నిరోధించడానికి ప్రతిచోట అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. విజబుల్ పోలీసింగ్ ద్వాఆరా నేరాల నియంత్రణతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచారంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్, టౌన్ ఏసీపీ గణేష్ పాల్గొన్నారు.

# మినీ బాలికల గురుకులంలో ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :



2023-24 విద్యా సంవత్సరమునకు గాను ఒకటవ తరగతి, రెండవ తరగతిలో తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం బాలికల విద్యాలయం పినపాక, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఒకటవ తరగతిలో ప్రవేశాలకు, రెండవ తరగతిలో మిగిలిన బ్యాక్లాగ్ సీట్ల ప్రవేశమునకు అర్హత కలిగిన స్థానిక గిరిజన విద్యార్థినిల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక మండలం యొక్క విద్యార్థినిలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును అని, స్థానిక విద్యార్థినిలు లేనియెడల సమీప మండలాల విద్యార్థినులకు ప్రవేశమునకు రెండవ ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన అన్నారు. కావున అర్హత గల విద్యార్థినిలు వారి యొక్క దరఖాస్తును ప్రధానోపాధ్యాయురాలు, మినీ గురుకులం పినపాక నందు ఈనెల 7వ తేదీ నుండి వచ్చే నెల నాలుగో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు చేయడానికి అభ్యర్థి రెండు పాస్ ఫోటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్‌ను పొందుపరచాలని ఆయన అన్నారు. దీనికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయుట జరుగునని, ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం నందు సిబిఎస్ఈ సిలబస్‌లో విద్యాబోధన కలదని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి, ఇన్చార్జి ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ డేవిడ్ రాజ్ తెలిపారు.

# పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమీషనర్

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ ట్రైనీ ప్రొబిషనర్ అధికారి అవినాష్ కుమార్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని రిక్కాబజార్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను తనిఖీలు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ, పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్లను తీసుకురాకుండా చూడాలన్నారు. ఎండ తీవ్రత వల్ల విద్యార్థులు ఎవరు కూడా ఇబ్బందులకు గురికాకుండా పరీక్షా కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# స్ట్రీట్ వెండర్ మార్కెట్‌ను సందర్శించిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

నగరంలోని త్రీటౌన్ ప్రాంతం నందు నూతనంగా ఏర్పాటు చేసిన వీధి వ్యాపారుల ప్రాంగణం స్ట్రీట్ వెండర్ మార్కెట్‌ను మంగళవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధంచేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.



# పర్ణశాలలో ఘనంగా శ్రీస్వామి వారి వసంతోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారి వసంతోత్సవం కార్యక్రమం మంగళవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవనీక ధ్వజారోహణ, తిరుకళ్యాణ మంహోత్సవంలో బాగంగా స్వామి వారికి వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యహోమం, తిరువారాధన, ఆరగింపు తదితర కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.



# ఫుట్‌బాల్ క్రీడా ప్రాంగణానికి మేయర్ శంకుస్థాపన

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 40వ డివిజన్ రామచంద్ర నగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్థలంలో 42 లక్షల వ్యయంతో అత్యాధునికంగా నిర్మిస్తున్న ఫుట్‌బాల్ క్రీడా ప్రాంగణానికి మంగళవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ సుడా చైర్మన్ బచ్చు విజయ కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంతలక్ష్మి, జశ్వంత్, ఆర్జేసీ కృష్ణ, డిఈ ధరణి కుమార్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. గోదాంలో ఉన్న అగ్నిమాపక నియంత్రికలను, సీసీ కేమేరాలను, ఈవీఎం ప్యాట్ తనిఖీ రిజిష్టర్‌లో సంతకం చేశారు. తనిఖీ నివేదికలను ఎన్నికల సంఘం కార్యాలయానికి పంపనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల పర్యవేక్షకుడు సురేష్, సిబ్బంది నవీన్, బీఆర్ఎస్ నుంచి సత్యనారాయణ, కాంగ్రెస్ నుంచి సంతోష్‌కుమార్, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## ఏవో తీరుపై కలెక్టర్ ఆగ్రహం

**పంట నష్టం సర్వే లెక్కల్లో తికమకలు**

**క్షేత్రస్థాయి నష్టం రికార్డులలో పొంతన లేకపోవడంతో అసహనం**

**ఆకస్మికంగా నాగిలిగొండలో పంటలను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్**

చింతకాని, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



క్షేత్రస్థాయి పంట నష్టం... సర్వే చేసిన రిపోర్టులో పొంతన లేకపోవడంతో ఏవోపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో పర్యటించి పంట నష్టాన్ని క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను మంగళవారం తనిఖీ చేశారు. సర్వేలో సరైన సమగ్ర సమాచారంలో తికమకలు ఉండటంతో ఇదేమి రిపోర్ట్ అని వ్యవసాయ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకొని క్షేత్రస్థాయిలో నేరుగా రైతు ఎంత మేరకు నష్టపోయాడో దానిని సమగ్ర నివేదిక ప్రొఫార్మాలో నింపాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 89,



58 రైతులకు సంబంధించి 10716 ఎకరాల సర్వే పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. గింజ పూర్తిగా తయారవ్వలేదని ఎకరాకు 40క్వింటాలు దిగుబడి వచ్చేదని అకాల వర్షాల ఉత్పత్తితో దిగుబడి కేవలం 15క్వింటాలు మీరు మాత్రమే వస్తుందని రైతులు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు సీపీవో శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ ఎంపీడీవో తేల్లూరి శ్రీనివాసరావు, తహాశీల్దార్ మంగీలాల్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబురావు, ఆయా శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవు

**-జిల్లా సంయుక్త కలెక్టర్**

**కూరాకుల స్వర్ణలత**

మల్హర్‌రావు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1లో కోల్పోయిన కాపురం భూనిర్వాసితులకు కేటాయించిన ఆర్అండ్ఆర్ పునరావాస స్థలాల్లో నిర్వాసితులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ కూరాకుల స్వర్ణలత మంగళవారం పరిశీలించారు. పునరావాస స్థలంలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అంగన్‌వాడీ, కమ్యూనిటీ హాలు, వాటర్ ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలకు సంబంధించిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఘనంగా సోమ శాంతకుమార్ జన్మదిన వేడుకలు

మహముత్తారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మహముత్తారం మండల పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం మాదారం సర్పంచ్ అజీమా బేగం-అల్లాఉద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొర్లకుంట సర్పంచ్ ముక్కెర నవీన్, పిఏసిఎస్ డైరెక్టర్‌లు వేల్పుల సమ్మక్క, సోదారి మల్లమ్మ, కంపె రాజయ్య, లింగమల్ల చిన్న రాజయ్య, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ రాజిరెడ్డి, మహముత్తారం మండల మహిళా విభాగం బిఆర్ఎస్ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, గ్రామశాఖ అధ్యక్షుడు జంగు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోలం సమ్మయ్య, వార్డు సభ్యుడు బెల్లంకొండ వేణు, జిల్లా రైతు సమితి మెంబర్ బొబ్బిలి వెంకన్న. ములుగుపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు బూతం మధూకర్, మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, జీలపల్లి యువత అధ్యక్షుడు తాళ్లలప్లి నగేష్, బిఆర్ఎస్ సీనీయర్ నాయకులు తెలంగాణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ మహానగరం 22వ డివిజన్లోని 1స్ట్ బ్యాంక్ కాలనీ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూప్‌లైన్ నిర్మాణం పనులను బస్వరాజు కుమారస్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ ముఖ్య నాయకులు జన్ను రైల్వే సుధాకర్, జన్ను యెసఫ్, జన్ను ప్రశాంత్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం చేసిన సహచరులు

చిట్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రం గట్టయ్య తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. 2001బ్యాచ్‌కి చెందిన తన సహచర బృందం గట్టయ్యకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉపక్రమించారు. సుమారు 40మంది పూర్వ విద్యార్థులు కలిసి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆకుల సతీష్, గంగాధరి రాజు, బుర్ర శ్రీధర్, బోళ్ల రాజేందర్, తుమ్మల రమేష్, గంపల మధూకర్, లటిక రాజు, గోనె రాజు, దెబ్బేట రాజు, బుట్టి కుమార్, సకినాల ప్రభాకర్, చిలుకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న తనకు ఆర్థిక సాయం అందించిన మిత్రులకు గట్టయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని అసెంబ్లీ కన్వీనర్‌గా మోహన్ రావు

మల్హర్‌రావు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మంథని అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినందుకు మల్కా మోహన్ రావు మంగళవారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి డాక్టర్ వివేక్ వెంటకస్వామికి అలాగే రాష్ట్ర నాయకులు చంద్రుటప్ల సునీల్ రెడ్డికి , జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్‌కు, వెన్నంపల్లి పాపయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, రావు రామనాథ్, ప్రబారి అనిల్ రెడ్డి, పెద్దపల్లి పార్లమెంట్ ఫుల్ టైమర్ సురేష్, వివిధ మండలాల అధ్యక్షులకు, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చినటువంటి బాధ్యతలను పూర్తిగా నేరవేర్చి మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురడం కోసం సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# జీరో దందాలో మాకు మేమే సాటి...

**-జేసి అడ్డుకుంటే మేము ఆపడం ఉండదు...?**

**-ఎవరు ఎన్ని తనిఖీలు చేసుకున్న మారూటే సఫరేటూ..!**

**-ఇలాంటి షాంపిల్ సీన్‌లు ఎన్నో చూసి వచ్చాం..**

**-మల్హార్ మండల ఇసుక జీరో వ్యాపారుల కితాబు..?**

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

జీరో దందాలో మాకు మేమే సాటి అంటున్న జీరో దందా వ్యాపారుల నైజం ఆనోట ఈనోట బయట పడుతోంది. జేసి ఈరోజు వచ్చి అడ్డుకున్నారు కానీ మాపని మేమే చేసుకుంటాం అని తమ డైరెక్షన్‌లో జీరో దందా వ్యాపారులు తగ్గేదేలే అన్నట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు తావునిస్తోంది. ఓవరల్‌లోడ్ లారీలు, డీడీల మాటే వారికే అసలు తెలియదు..కనాఈ ఇంత భింకపట్టు ఉండడం వెనుకాల ఎవరి హస్తం ఉందనే అనూనాలు నెలకొనడం గమనార్హం. ఇంత బహిరంగంగా సహజ వనరులైన ఇసుక అక్రమార్జనకు పాల్పడుతుంటే సంబంధిత అధికారుల మాత్రం కంటి తుడుపు లాగా తనిఖీలు చేస్తూ వారి లబ్ధి చేకూర్చుకుంటున్నారని బాహటంగానే చర్చలు కొనసాగుతున్నాయి. జీరో దందా వ్యాపారులకు ఎలాంటి అండదండలు లేనిదే ఇంతటి సాహసం చేస్తున్నారా, చేశారా అనే సందేహాలు లేకపోలేదు. గతంలో ఇసుక జీరో వ్యాపారంలో మేం ఉద్దండులం అని అలాంటి వ్యాపారులు బహిరంగంగా చెప్పుకోవడం గమనార్హం. ఏది ఏమైనా కానీ ప్రభుత్వ ఖజానాకు కుంటుపడేలా చేస్తున్నా ఇసుక జీరో దందా వ్యాపారులపై సరైనా వేటు వేస్తే కానీ వీరికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని పలువురు చెప్పకనే చెబుతున్నారు.

# వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటల్ని పరిశీలించిన కలెక్టర్

**- నష్టపోయిన రైతుల్ని పూర్తిగా ఆదుకుంటాం- ముఖ్యమంత్రి ప్రకటించిన పరిహారం అందజేస్తామన్న కలెక్టర్**

ఇల్లెందు, ప్రభాతవార్త : వడగండ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం పరిశీలించారు. ఇల్లెందు మండలంలోని మాణిక్యారం, కొమరారం,



మసివాగు, తొంటబాలుతండా, బోయితండా, తదితర గ్రామాలలో నష్టపోయిన మొక్కజొన్న, వరి, టమాట, మామిడి, ఇతర పంటలను ఆయన పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించిన ఎకరాకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మొక్కజొన్న, వరి, టమాట పంటలతో పాటు మామిడి రైతులకు కూడా పరిహారం అందేలా చూడాలని కలెక్టర్‌కు రైతుల తరుపున కోరారు. వర్ష భీభత్సంతో చేతికొచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వ్యవసాయశాఖ అధికారులు



వేసిన అంచనాల ప్రకారం ప్రతి ఎకరాకు పరిహారం వెంటనే అందేలా చూస్తామని కలెక్టర్



తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పులిగండ్ల మాధవరావు, జెడ్పీటీసీ ఉమాదేవి, తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో అప్పారావు, ఏడీఏ వాసవీరాణి, వ్యవసాయాధికారి సతీష్, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రమోద్, పీఏసీఎస్ డైరెక్టర్ వీణబోయిన రాము, ముత్తారపుకట్ట సర్పంచి మంకిడి కృష్ణ, ఈసం రాజేశ్వరరావు, రామటంకి రమేష్, రామటంకి కవిత, ఇతర రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

ఇల్లెందు, ప్రభాతవార్త : తుఫాన్, వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమాఏశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ తదితర జిల్లాల్లో ఇటీవల కురిసన వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని, అధికారులు తప్పుడు రిపోర్టులతో రైతులను మోసం చేయొద్దని ఆయన డిమాండ్ చేశారు. వర్షం కురిసి పంట నష్టం జరిగి 20 రోజులు దాటుతున్నా అధికారులు పంట నష్టాన్ని సర్వే చేసేందుకు పూనుకోవడం లేదని, నిర్లక్ష్య వైఖరిని విడనాడి చిన్నా, సన్నకారు రైతులతో పాటు అన్ని రకాల పంటలను నష్టపోయిన రైతులందరికీ దరఖాస్తు చేసిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని



డిమాండ్ చేశారు. ఏప్రిల్ 25,26,27 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో అఖిల భ్యారత రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలు జరపనున్నట్లు వెల్లడించారు. మహాసభలను జయప్రదం చేయాలని భాస్కర్ కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు రైతులతో చెలగాటం ఆడుతున్నారని, పోడుపట్టాలిస్తామని సంవత్సరాల తరబడి ఊరిస్తున్నాడని ఆదివాసి గిరిజన పేద రైతులను మోసం చేసే వైఖరి విడనాడి పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు మామిడాల బిక్షపతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర కోశాధికారి రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యదళ్లపల్లి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగారెడ్డి, సనప పొమ్మన్న, ఎల్.భీమన్నలు పాల్గొన్నారు.

------

# రేషన్ దుకాణాల్లో 12 రకాల సరుకులు ఉచితంగా ఇవ్వాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పేదవానికి 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా రేషన్ దుకాణాల్లో అందజేయాలని పీవోడబ్ల్యూ, పీవైఎల్ కమిటీలు డిమాండ్ చేశాయి. ఇల్లెందులోని ఎల్లన్న విజ్ఞాన భవన్‌లో మంగళవారం గోడపత్రికల్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వాసం బుచ్చిబాబు, కె.కల్పన, వాంకుడోత్ అజయ్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఫోన్‌పే, గుగుల్ పే, బ్యాంకింగ్ వ్యవస్థలపై పన్నుల భారం మోపడం సిగ్గుచేటన్నారు. రూ.450 ఉన్న గ్యాస్ ధర రూ.1200 చేశారని, నాలుగు ఏళ్లుగా ఎదురు చూస్తున్నా రేషన్ కార్డులు ఇవ్వడం లేదని విమర్శించారు. 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇస్తూ, వంటగ్యాస్‌ను సగం సబ్సిడీతో ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి కేంద్రం ఐదు కిలోలు, రాష్ట్రం ఐదు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ ఈనెల 15 వరకు గ్రామగ్రామాన ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో



పీవైఎల్ ఉపాధ్యక్షుడు బబండారి సత్యం, యనగంటి గణేష్, కల్లూరి పద్మ, గోకినపల్లి గంగా, కొండ్రు లక్ష్మి, తొడం దుర్గా, కొర్సా రామకృష్ణ, దారావత్ దేవా, కోరం ముత్తక్క, నూపా సరోజిని, ఇస్లావత్ కోటేశ్, గంగాధర భాస్కర్, పూనెం మంగన్న, ఈసం కృష్ణ, సనప కుమార్‌లు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మితో నిరుపేదింట్లో కాంతులు

ఇల్లెందు, ప్రభాతవార్త : కల్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరంలాంటిదని, దీనితో ఆ ఇళ్లలో కాంతులు వెదజల్లుతున్నాయని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మంగళవారం ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. నిరుపేదల ఇళ్లలో ఆడపడుచులు ఘనంగా పెళ్లి జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. మొదట్లో రూ.50 వేలుగా ఉండగా, దానిని రూ.1,00,116గా పెంచి అందిస్తున్నారని తెలిపారు. దీనితో నిరుపేదల ఇళ్లలో కల్యాణలక్ష్మి పథకంతో కల్యాణ కాంతులు నిండాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు పట్టణానికి చెందిన 15 మందికి, ఇల్లెందు మండలానికి చెందిన 54 మందికి, మొత్తం 69 మందికి



చెక్కులను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, జెడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, రైతుబంధు సలహాదారు పులిగండ్ల మాధవరావు, ఆత్మకమిటీ ఛైర్మన్ బావ్‌సింగ్, డీసీసీబి డైరెక్టర్ కోటేశ్వరరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# ఉద్యోగోన్నతి ఉత్తర్వులు అందజేసిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు మార్చి ఒకటి నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీం, టైం బౌండ్ ప్రమోషన్ల ఉత్తర్వులను మంగళవారం ఏరియా జీఎం ఎం.షాలేమురాజు అందజేశారు. ఇందులో 8 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉండటంతో వారందరికీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఏటా సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్లు, సర్వీస్ లింక్‌డ్ ఇంక్రిమెంట్లు అందజేస్తున్నామని, అందులో భాగంగా ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేశామన్నారు. వీరికి రావాల్సిన ప్రజయోజనాలను జనవరి నెల వేతనం నుండి అదుతాయని, ఉద్యోగులు అంకిత భావతంతో పనిచేయాలని, తమ విధులలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని, రక్షణను దృష్టిలో పెట్టుకొని సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారులు జి.శ్రీహరి, సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గుండాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ఇల్లెందు నుండి మామకన్ను సబ్‌స్టేషన్ వరకు 33కేవీ లైన్ మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల వరకు మరమ్మత్తులు ఉన్న నేపథ్యంలో గుండాల, ఆళ్ళపల్లి మండలాలకు విద్యుత్ నిలిపివేస్తున్న తెలిపారు. విద్యుత్ వినియోగదార్లు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. అనంతరం విద్యుత్ సరపరా యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



గుండాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : మండలంలోని కిష్టాపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దుస్తులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టనానికి చెందిన ప్రవాస భారతీయురాలు చావ పద్మిని నిరుపేద విద్యార్థులకు తన వంతు సహాయం అందించాలని విద్యార్థులకు దుస్తులు, బ్రెడ్ , పాదరక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని భవిష్యత్‌లో వారిని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డి సీతారామయ్య, నవీన్, షేక్ రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, సత్తులాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడటం మన బాధ్యత

- అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి-మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మెచ్చా





అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడటం మన బాధ్యత అని శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు పంచాయతీ ప్రజాప్రతి నిధులు మంచినీటి సమస్యపై సమావేశంలో ప్రస్తావించారు. దీనిపై ఎమ్మెల్యే మండల అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. బచ్చువారి గూడెం గ్రామంలో నీటి సమస్య ఉందని అధికారులకు తెలిపినా స్పందించలేదంటూ సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎదైనా సమస్య ఉందని తెలవగానే తక్షణమే స్పందించాల్సిన అవసరం అందరిపై ఉందని సమస్యను పరిష్కరించడం మన బాధ్యత అని అన్నారు. అధికారులకు ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకువస్తే మీ పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ వేసవి కాలం మండలంలో ఎక్కడా కూడా నీటి సమస్య రాకూడదని ఇందుకు గాను అందరూ సమన్వయ సహకారాలతో పనిచేయాలని సూచించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు పలు పంచాయతీల సర్పంచ్‌లు పలు సమస్యలపై వినతులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిడిఒ విద్యాధర్‌రావు, దమ్మపేట జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటిస్థలం కేటాయించాలని దీక్ష



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వినాయకపురం గ్రామ పంచాయతీ పరిధిలోని యర్రగుంటపల్లి కాలనీ వాసులు తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరుతూ మంగళవారం దీక్ష చేపట్టారు. గ్రామానికి చెందిన గిరిజనులకు సర్వేనెంబర్ 345/1/10, 307లలో ఇంటిస్థలాలు ఇస్తామని మండల అధికారులు అన్నారని ఇలా కొన్ని నెలలుగా ప్రభుత్వ కార్యాలయాలకు వినతులు చేసుకుంటున్నా మేము వచ్చి స్థలాలు కేటాఇస్తామని చెబుతున్నారే తప్పా నేటికి కేటాయించలేదని వాపోయారు. మాకు ఇంటి స్థలాలు ఇప్పించాలని సరియం వెంకటేశ్వరావు, సరియం ముక్తేశ్వరరావు, జోగారావు, తెల్లం రాముడు, సరియం వెంకన్నబాబు, కనకరాజు, వీరభద్రం, లక్ష్మయ్య తదితరులు కోరారు.

## అదుపుతప్పి లారీ బోల్తా

### -డ్రైవర్‌తో సహా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు



పినపాక (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాండురంగాపురం జానంపేట గ్రామాల మధ్యలో లారీ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిలో మధ్యప్రదేశ్ నుండి భద్రాచలం వెళ్తున్నా లారీ అదుపుతప్పి బోల్తాపడింది. ఘటనలో డ్రైవర్, మరో ఇద్దరు వ్యక్తులకు స్వల్పంగా గాయాలయ్యాయి. గాయలయ్యిన వారిని స్థానికులు 108 వాహనంలో మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటన విషయం తెలుసుకున్న ఈ బయ్యారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై గల కారణాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



చంద్రుగొండ, ఏప్రిల్ 4 - (ప్రభాతవార్త): చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన మతిస్థిమితం సరిగా లేని యువకుడు కాకటి రామకృష్ణ (22) కొత్తగూడెం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మంగళవారం చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రావికంపాడు గ్రామానికి చెందిన రామకృష్ణకు మతిస్థిమితి సరిగా లేదు. మృతుడు రామకృష్ణ పుట్టిన ఆరు మాసాలకే తల్లి మృతి చెందింది. తండ్రి రాఘవులు వేరే వివాహం చేసుకున్నాడు. నానమ్మ కాకటి వీరమ్మ వద్ద రామకృష్ణ ఉంటున్నాడు. అయితే మృతుడు తనకు వివాహం చేయాలని నానమ్మని అడిగాడు. అన్ని సక్రమంగా ఉన్న వారికే పిల్ల దొరకడం లేదు. నీకు పిల్లనెవరిసానతరు అని నానమ్మ అంది. దీంతో గత మార్చి 29న బయటికి వెళ్లి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి తాను పురుగుమందు తాగినట్లు చెప్పాడు. బంధువులు అతన్ని చికిత్స నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం మృతుని బాబాయి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అందించారు.

## అడవి పందిని వేటాడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

కామేపల్లి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): అడవి పందిని వేటాడిన ముగ్గురు వ్యక్తులపై ఫారెస్ట్ అధికారులు కేసు నమోదు చేసిన సంఘటన కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని హరిచంద్రపురం కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్, బీట్ ఆఫీసర్ నాగరాజు కథనం మేరకు ఇలా ఉన్నాయి....పంట పొలాలను అడవి పందులు నాశనం చేస్తున్నాయని ఆ గ్రామానికి చెందిన బానోత్ రాంబాబు, లకావత్ బాలాజీ, అజ్మీర రవీందర్‌లు ఉచ్చులు పెట్టి అడవి పందిని వేటాడారు.వారి వద్ద నుండి మాంసంను స్వాధీనం చేసుకొని వారి ముగ్గురిపై శాఖ పరమైన కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## డాన్స్ ఆనందాన్ని, ఉత్సాహాన్నిఇస్తుంది

### విశ్వశాంతిలో ఏసీపీ రామానుజం



సత్తుపల్లి, ఏప్రిల్ 04, (ప్రభాతవార్త): పిల్లలకు డాన్స్ ఆనందాన్ని, మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని కల్లూరు ఏసీపీ బి. రామానుజం అన్నారు. మంగళవారం విశ్వశాంతి విద్యాలయంలో డాన్స్‌లో శిక్షణ పొందిన 150 మంది విద్యార్థులచే డాన్స్ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ డాన్స్ వల్ల ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుందని, శారీరక కదలికల కారణంగా బరువు తగ్గి పని తీరు మెరుగు పడుతుందని తద్వారా రోగ నిరోధక శక్తి కూడా మెరుగు పడుతుందని ఏసీపి అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని కలిగించే కార్యక్రమాలను విశ్వశాంతి యాజమాన్యం చేపట్టడం అభినందనీయమని ఏసిపి అన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి డ్యాన్స్ దోహదపడుతుందని, డాన్స్ నేర్చుకోడం వల్ల ఆత్మగౌరవం, క్రమశిక్షణ, మానవ సంబంధాలు, శ్వాస పరినీరు కూడా మెరుగు పడుతుందని సత్తుపల్లి సిఐ టి. కరుణాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ,డాన్స్ మాస్టర్‌లు గణేష్, మంజూష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలు పంపిణీ ప్రారంభించిన ఆర్టీసీ డిఎం



సత్తుపల్లి, ఏప్రిల్ 04, (ప్రభాతవార్త): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ముత్యాల తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ ప్రారంభించారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ రూ. 116 లకే ఇంటి వద్దకే ముత్యాల తలంబ్రాలు పంపిణీ అనే కార్యక్రమం సత్తుపల్లి డిపోలో విజవంతమైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి ముత్యాల తలంబ్రాలు సత్తుపల్లి డిపోకు చేరుకోవడంతో డిపో లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె మున్నీర్ పాషా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ రోజు నుంచి డిపో పరిధిలో తలంబ్రాలు బుక్ చేసుకున్న వారి ఇళ్లవద్దకు వెళ్లి పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పాషా తెలిపారు. ముత్యాల తలంబ్రాలు బుకింగ్‌లో సత్తుపల్లి డిపో అగ్ర స్థానంలో ఉందని బుక్ చేసుకున్న భక్తులందరికీ నేటి నుంచి పంపిణీ చేయనున్నట్లు డిపో మేనేజర్ రాజ్యలక్ష్మీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ , సూపరిండెంట్ జయరాజు, ఏడిసి సుబ్బారావు, సిబ్బంది డిఎస్ రావ్, మోహన్‌రావు, బిఎన్. రావు తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల సమస్యలు పరిష్కరించేదాకా ఆన్‌లైన్ పనులు బంద్



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేంత వరకూ ఆన్‌లైన్ పనులు బంద్ చేస్తున్నట్లు ఐకెపి విఓలు పేర్కొన్నారు. మంగళవారం తమ డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ ఎపిఎంకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం విఓలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో భాగంగా ఈనెల 16వ తేదీ వరకూ ఆన్‌లైన్ పనులు చేయమని, 17వ తేదీన నిరవధిక సమ్మెకు వెళ్తామని అన్నారు. తాము గత 19ఏళ్ళుగా గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్‌లు చెల్లించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. కావున తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అర్హులైన విఓఎలను సిసిలుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, షాహీనా, రేవతి, వెంకటమహాలక్ష్మి, భాగ్యలత, బేబి, సువార్త, రేఖ, తిరుపతమ్మ, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి పామాయిల్ కొనుగోలు ప్రారంభం



దమ్మపేట, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): దమ్మపేట మండలంలో ఈనెల 10వ తేదీ నుండి పామాయిల్ గెలల కొనుగోలు ప్రారంభించనున్నారు. ఈ మేరకు మంగళవారం పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, దారా యుగంధర్, ఆయిల్‌ఫెడ్ అధికారులు అప్పారావుపేట పామాయిల్ కర్మాగార పరిసరాలను పరిశీలించారు. పామాయిల్ కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# బలిపీఠంపై సర్పంచ్‌లు

-ఎనిమిది నెలలుగా పంచాయతీలకు రాని నిధులు
-అకౌంటులో పైసలు మార్చటానికి అవకాశం లేదు
-ఆందోళన చెందుతున్న సర్పంచ్‌లు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 4

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి నెలా విడుదల చేసే అభివృద్ధి నిధులు గత 8 నెలలుగా సక్రమంగా రాకపోవడంతో నేడు సర్పంచ్‌లు పడరాని పాట్లు పడుతున్నారు. పనుల నిమిత్తం అప్పులు తీసుకవచ్చి చేసిన వాటికి నిధుల విడుదలలో జాప్యం కావడంతోపాటు తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక నానా పాట్లు పడుతున్న వైనం... ఒక సినిమాల్లో భోజనం చేస్తూ కోడిని ఎదురుగా వేలాడదీసి లొట్టలేసుకుంటూ తింటున్న భ్రమలో ఉన్నట్లు నేడు సర్పంచ్ అకౌంట్లలో పైసులు ఉన్నట్లు కనిపిస్తున్నా వాటిని డ్రా చేసుకోలేని పరిస్థితికి నిదర్శనం. వివరాల్లోకి వెళ్తే..

పంచాయతీలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులు సర్పంచ్‌లపై వత్తిడి చేసిన క్రమంలో తప్పని సరి పరిస్థితులలో సర్పంచ్‌లు అప్పులు తీసుకవచ్చి పంచాయతీ పనులు నిర్వహించారు. పనులు పూర్తిచేయాలని రేసు గుర్రాల్లా పరిగెత్తించిన అధికారులు ప్రస్తుతం నిమ్మకుండటంతో సర్పంచ్‌ల దుస్థితి కుడితే పడ్డ ఎలకలా మారిందని చెప్పవచ్చు. గత 8 నెలలుగా గ్రామ పంచాయతీలకు సంబందించి పైకం జమ కాకపోవడంతో పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారింది. మండలంలోని 41 పంచాయతీల్లో అనేక పంచాయతీలలో మల్టీవర్కర్లు, పంచాయతీ సిబ్బంది వేతనాలు



అందకపోవడంతో తమ విధులు నిర్వహించటం కష్టతరంగా మారింది. దీంతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయి. పారిశుధ్యం ఇతర పనులకు తీవ్ర ఆటంకంగా మారింది. వివిధ పనుల కోసం అప్పులు తీసుకవచ్చి పనులు పూర్తి చేసిన సర్పంచ్‌ల పరిస్థితి నేడు త్రిశంకు స్వర్గంలా మారింది. సర్పంచ్‌ల పరిస్థితి బలిపీఠంపై ఉన్నట్లుగా అనిపిస్తుంది. బిల్లులు చెల్లింపులలో సింగరేణి మండలంలో 41 పంచాయతీలలో సుమారు రూ. 80లక్షలకు పైగా బిల్లులు తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. .సింగరేణి మండలంలో దాదాపు అన్ని పంచాయతీలలో అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా పంచాయతీల సర్పంచ్‌లు పనులు పూర్తి చేయాలనే అధికారుల వత్తిడితో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసారు. పనులకు సంబంధించి బిల్లుల కోసం 3 నెలల క్రితం ట్రెజరీకి పంపగా అవి తిరస్కరణకు గురైనట్లు సమాచారం. అయితే ఏప్రియల్ 30న స్టేట్ ఫైనాన్స్ కమిషన్‌కు సంబందించి పలు పంచాయతీలకు నిదులు పడినట్లు సమాచారం. సింగరేణికి రూ. 2.20లక్షలు, మాదారంకు రూ. 2.06 లక్షలు,బాగ్యనగర్‌తండాకు రూ. 6.49లక్షలు, ఉసిరికాయలపల్లికి రూ. 2.73లక్షలుతోపాటు పలు పంచాయతీ అకౌంట్లలో కొంత పైకం జమ అయినట్లు సూచిస్తుందని అయితే వాటిని డ్రా చేసేందుకు అవకాశం లేదని సమాచారం. ఇకపోతే మండలంలోని వివిధ పంచాయతీలలో సుమారు రూ. 90 లక్షలకు పైగా అప్పులు తీసుకవచ్చి సంబంధిత సర్పంచ్‌లు వివిధ పనులను పూర్తిచేసారు. బిల్లుల చెల్లింపులో జాప్యం రావడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు తడిసి మోపెడు కావటం పలువురు సర్పంచ్‌లను మానసికంగా కుంగదీస్తున్నాయి. దీనికి తోడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ప్రతి పంచాయతీకి ట్రాక్టర్లు, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ చార్జీలు పెనుభారంగా మారాయి. వేసవి తీవ్రత అధికం కావడంతో ఇటీవల తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలిగిన క్రమంలో ఓ పంచాయతీ సర్పంచ్‌ను గ్రామస్తులు నిలదీయగా నేనేమీ చేయలేను తీసుకొచ్చిన అప్పులే రూ. 12లక్షలకు పైగా ఉన్నాయి. నన్నేం చేయమంటారని ప్రజలకు తెలపడం గమనార్హం. ఈనెలలోనైనా కనీసం పెండింగ్ నిధులు రాకపోతే సర్పంచ్‌ల ఆర్థిక పరిస్థితి మరింత గందరగోళంలో పడనుంది. ఇప్పటికైనా అధికారులు పంచాయతీ నిదులు విడుదల చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు కోరుతున్నారు.




### గురవమ్మ జాతరకు రావాలని ఎం.ఎల్.ఏ.కు ఆహ్వానం



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 4

పేరుపల్లిలో ఈనెల 6 నుండి ప్రారంభం కానున్న గురవమ్మ తల్లి జాతర మహోత్సవానికి రావాలని కోరుతూ వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌కు మంగళవారం వైరా క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటి చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు ఆహ్వాన పత్రికను అందజేసారు ప్రతి సంవత్సరం సింగరేణి మండలంలోనే పెద్ద జాతరగా నిర్వహించే గురవమ్మతల్లి జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులను చెలి ంచుకుంటారన్నారు. 6నుండి ప్రారంభమయ్యే ఈ జాతరలో పసుపు, కుంకుమలతో ప్రారంభమై, 7న జల బిందెలు, 8న అమ్మవారి కల్యాణం, ఊరేగింపు, 9న పూలకత్తెర, 10న గ్రామ ప్రభలు, 11న అమ్మవారికి బోనాల సమర్పణతో ఈ జాతర ముగుస్తాయన్నారు. ఖమ్మం బస్టాండ్ నుండి పేరుపల్లి వరకు బస్ సౌకర ్యం ఉందని తెలిపారు. ఆహ్వాన పత్రికను అందజేసిన వారికి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పేరుపల్లి సర్పంచ అజ్మీర నాగేశ్వరరావు, సొసైటీ డైరకటర్ మర్సకట్ల రోశయ్య, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అవినీతి అక్రమాలపై దర్యాప్తు చేయాలి: రాంబాబు

వైరా, ఏప్రిల్04,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సిపిఎం వైరా పట్టణ కమిటీ సమావేశంలో బోడపట్ల రవీంద్ర అధ్యక్షతన బోడేపూడి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో కొంతకాలంగా అనేక అవినీతి అక్రమాల ఆరోపణలు వస్తున్న అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్న వైరా మున్సిపాలిటీ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను జలగలా పీల్చుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ



నిబంధనలు తుంగలోకి తొక్కి పాలకవర్గం పరిపాలన చేస్తుంటే ప్రతిరోజు ప్రచార మాధ్యమాల్లో వైరా మున్సిపాలిటీపై అనేక అవినీతి అక్రమాల వార్తలు వస్తున్న ప్రభుత్వ అధికారులు చోద్యం చేస్తున్నారు. అక్రమాలకు అడ్డాగా మారిన వైరా మున్సిపాలిటీపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి సమగ్ర దర్యాప్తు చేసి అక్రమాలను అరికట్టాలని అన్నారు. దోషులుగా తేలిన వారిపై చర్యలు తీసుకోవాలని, వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ చెరువులు, మంచినీటి బావులు, వాటర్ ట్యాంక్ స్థలాలు ఆక్రమణలు జరిగిన జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, ఫైడిపల్లి సాంబశివరావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, సంక్రాంతి నరసయ్య, గుమ్మా నరసరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపంపిణి ద్వారా 12 రకాల వస్తువులు అందజేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 4

ప్రజా పంపణి వ్యవస్థ ద్వారా 12 రకాల నిత్యావసర వస్తువులు అందజేయాలని కోరుతూ మంగళవారం టేకులగూడెం గ్రామంలో గోడపత్రికను పివైఎల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పివైఎల్ నాయకులు రాకేష్, సూరపాక అనసూయలు మాట్లాడుతూ ప్రతి నిత్యం నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడే నిత్యావసర 12 వస్తువులను ప్రభుత్వం అందజేయాలన్నారు అయితే కేవలం ఒక్క బియ్యం మాత్రమే ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వంటనూనె, కందిపప్పు, పంచదార, టి పొడి, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, పల్లీలు, సబ్బులను పేద మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేసారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సబ్సిడి ఎత్తివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దీనికి సంబందించి గ్రామాలలో ప్రజాభిప్రాయం సేకరిస్తున్నామని దానికి అనుగుణంగా ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సందీప , సరోజిని, ఉమాదేవి, కనకరాజు, లక్ష్మీనరసింహా, పాయం లక్ష్మీనారాయణ, లలిత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే

వైరా, ఏప్రిల్04,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు నందు సోమవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ప్రారంభించారు. ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏఎంసి చైర్మన్ బిడికె.రత్నం, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మద్దెల రవి, 14వ వారునడ కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, కర్నాటి హనుమంతరావు, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, దాసరి శ్రీను, ఫణితి




సురేష్, నందిగామ మనోహర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 4

బిఆర ఎస్‌పార్టీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస పాషా అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రంజాన్ తోఫా మండలానికి చేరుకుందని, 3 రోజులలో అందరికీ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలు, మతాలను సమానంగా గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఈ కానుక ఎన్నో ముస్లిం కుటుంబాలకు ఉపయోగపడుతుందన్నారు. మండలంలోని ముస్లిం సోదరులకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు మండల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ కృషి చేస్తున్న ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నంబూరి మధుకు సన్మానం



వైరా, ఏప్రిల్04,ప్రభాతవార్త:

వైరాలోని అలుగుల వద్ద ఉన్న అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఫిషర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో విడిజిటుగా ఎన్నికైన లయన్ నంబూరి మధుసూదన్‌రావు, విజయరాణి దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి మందిర కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు, మాదినేని సునీత, కాటేపల్లి రామకృష్ణ, మందిర కమిటీ సభ్యులు రామకృష్ణ, పూరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళకు పెరుగుతున్న ఆదరణ

<u>కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త</u>

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమానికి ఆదరణ పెరుగుతుంది. మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 110 మందికి పైగా మహిళలు పాల్గొనగా 21 మంది మహిళలను ప్రత్యేక వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు వైద్యులు తబస్సుమ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా డిఆర్‌డిఏ పిడి విద్యాచందన్ విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా





మందులను పంపిణీ చేసి ఆరోగ్యవంతంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఎంవి. పాలెం, మంచుకొండ, బోనకల్, వైరా, కామేపల్లి, చెన్నూరు తదితర ప్రభుత్వ వైద్యాలలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సెర్ప్, ఉపాధి సిబ్బందితో ఎస్సీ కాలనీలలో తిరిగి అందరికీ అవగాహన కల్పించి, ఆసుపత్రికి రప్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తబస్సుమ్, సౌమ్య, సదాశ్రీ, వైద్య సిబ్బందితో పాటు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, పర్యవేక్షకులు శ్రీకర్, ఏపిఎం వెంకట్రామారావు, సీసీలు, విఓఏలు, స్వయం సహాయక సంఘ సభ్యులు, గ్రామ సమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌వి ఆత్మీయ సమ్మేళనాలు కావు.. వెన్నుపోటు సమ్మేళనాలు..

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్

<u>తల్లాడ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త</u>

సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు ఆత్మీయ సమ్మేళనాలు కావని, వెన్నుపోటు సమ్మేళనాలు అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ధ్వజమెత్తారు. మంగళవారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన పథకాలను వివరించటంతో పాటు వరంగల్ జిల్లాలో రాహుల్‌గాంధి ఆధ్వర్యంలో ప్రకటించిన మ్యానిఫెస్టోను అమలుచేసి తీరుతామని





వివరించడం జరుగుతుందని అన్నారు. దాదాపు గ్రామంలోని 500 కు పైగా గృహాలు ఉన్నాయని, వారం రోజుల పాటు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వివరించటంతో పాటు ఇటీవల రాహుల్‌గాంధీపై బిజెపి చేసిన కుట్రను వివరించటం జరుగుతుందని వెల్లడించారు. అలాగే రైతులకు 2 లక్షల రూపాయలు ఋణమాఫి, పేదల ఇళ్ళ నిర్మాణానికి రూ. 5 లక్షలు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి పేదవారికి పంపిణీ, ప్రభుత్వ స్థలాలను గుర్తించి 100 గజాలు చొప్పున పంచుతామని, నిరుద్యోగ యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిలూరి వెంకట కోటారెడ్డి, గంటల వెంకటాచారి, సత్యనారాయణరెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి, వెన్నపూస వెంకటరెడ్డి, ఖలీల్, దామాల రాజు, షేక్ జానీపాషా, రాజబోయిన ప్రసాదరావు, నూరుద్దీన్, లక్కినేని గోపిరెడ్డి, కంభంపాటి కాంతారావు, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలి

### తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీల ప్రారంభోత్సవంలో సీఐ తాటిపాముల సురేష్

<u>తల్లాడ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త</u>

క్రీడల్లో గెలుపోటములను క్రీడాకారులు హుందాగా స్వీకరించాలని వైరా సీఐ తాటిపాముల సురేష్ విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో వెంకటాచలపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలను ప్రారంభించిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించి నేటి ఓటమిని రేపటి గెలుపుగా భావించి క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో గెలించినంత





మాత్రాన ఉప్పొంగ వద్దని, ఓడిన వారు కృంగిపోకుండా విజయం కోసం కృషిచేసినప్పుడే క్రీడల్లో రాణిస్తారన అన్నారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రెండు రాష్ట్రాల స్థాయిలో కబడ్డి పోటీలు నిర్వహించడం అభినందనీయం అని, యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండటం కోసం క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం సిఐతో పాటు అతిథులను ఆలయ పూజారి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయిలూరి వెంకట శేషిరెడ్డి, కట్టా దర్గయ్య, ఎంపిటిసి అన్నెం కళావతి, పోతురాజు వెంకటయ్య, సర్పంచ్ అయిలూరి లక్ష్మీ, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, దూళ్ళ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోండి

### సీఎంకు దెబ్బతిన్న పంటల దృశ్యాలను చూపించిన ఎమ్మెల్యే

<u>సత్తుపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:</u>

అకాల వర్షం, గాలి దుమ్ము ప్రభావం మూలంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో పెద్ద ఎత్తున మొక్కజొన్న, మామిడి, ఇతర రకాల పంటలకు నష్టం వాటిల్లిందని, పంటలు చేతికి వచ్చే తరుణంలో అకాల వర్షం ,గాలి దుమ్ము రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం కలిశారు.

నియోజకవర్గంలోని ఇటీవల కురిసిన వర్షం,గాలిదుమ్ము ప్రభావంగా పంట నషం జరిగిన మామిడి మొక్కజొన్న మరియు ఇతర పంటల దృశ్యాలను సీఎం కేసీఆర్‌కు అందజేసి సిఎం కేసీఆర్ రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర కోరారు. నియోజకవర్గంలో అకాల వర్షం, గాలి దుమ్ము వారం తిరగకముందే రెండు విడతలగా రావడం మూలంగా వేలాది ఎకరాలలో చే తికి వచ్చిన మొక్కజొన్న మరియు మామిడి రైతులు నేలపాలయ్యాయని వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతాంగాన్ని అకాల వర్షం, గాలి దుమ్ము రూపంలో రైతుల ఆశలు అడియాశలు అయ్యాయని తీవ్ర నష్టం జరిగిన రైతుల వివరాలను సేకరించి వారికి సకాలంలో నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సీఎం కేసీఆర్‌ను కోరారు. అదే విధంగా స త్తుపల్లి నియోజకర్గాని గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా పూర్తి చేయించి రప్పించాలని ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు కింద సత్తుపల్లి మండలంలోని రుద్రాక్షిపల్లి, బుగ్గపాడు, యాతాల కుంట గ్రామాలకు చెందినటువంటి రైతుల నష్ట పరిహారాన్ని పొందక ముందే భూములు ఇచ్చారని, పై గ్రామాలకు చెందిన రైతులకు నష్ట పరిహారం చల్లించి న్యాయం



చేయాలని ఎమ్మెల్యే సండ్ర సిఎంను కోరారు. భూ నిర్వాసితులకు ఆర్దికశాఖ, ఇరిగేషన్ శాఖలకు ఆదేశాలు ఇచ్చి సకాలంలో పరిహారాన్ని అందించే విధంగా చేయాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతరిపై సీఎంఓ కార్యదర్శి స్మిత సబర్వాల్‌కు ఆదేశాలిచ్చి త్వరితగతిన పనులు పూర్తి చేసి నీరందించే విధంగా చూడాలని సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.




## ముచ్చవరంలో కంటి వెలుగు ప్రారంభం



<u>కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త</u>

మండల పరిధిలోని ముచ్చవరం శివారు విశ్వనాథపురం గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి బీరవల్లి రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణే తెలంగాణ లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కంటి వెలుగును వినియోగించుకుని కుటుంబాలలో వెలుగులను నింపుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించుకుని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ గంగవరపు శ్రీనివాసరావు, వైద్యులు సాకేత్, పర్యవేక్షకులు శ్రీకర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ, అంగన్‌వాడీ వివో ఏ. పాలకవర్గం, ప్రముఖులు విశ్వనాథపురం, బాలాజీ నగర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వరి కోతలు ప్రారంభం



<u>కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త</u>

కల్లూరు మండల పరిధిలోని యాసంగి సీజన్‌కు గాను మండలంలోని పాయ్‌పూర్, ముచ్చవరం, ఎర్రబోయినపల్లి, యజ్ఞనారాయణపురం, చెన్నూరు, బోడిమల్లె, వాచ్యా నాయక్ తండ, రఘునాథగూడెం, చంద్రుపట్ల, చెన్నూరు తదితర గ్రామాల్లో వరి కోతలు ప్రారంభించారు. రబీలో సాగర్, వ్యవసాయ బోర్లు, నేల బావులు, చెరువులు, కుంటలు పరిధిలోని 33 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. వరి కోతలను ఆయా గ్రామాలలో ప్రారంభించారు.

# జెండా ఏదైనా ఎజెండాతో పని చేయాలి : కోరం

ఇల్లెందు, ప్రభాతవార్త :
జెండా ఏదైనా ఎజెండాతో పనిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబి డైరెక్టర్ తూళ్లూరి బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. టేకులపల్లి మండలంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోరం కనకయ్య వర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ సర్పంచి కోరం సురేందర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రోడ్డులోని సేవాలాల్ గుడి ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోరం కనకయ్య గెలుపు కోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతగా పనిచేసి గెలుపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో మన జెండా ఏదైనా ఆ ఎజెండాకు అనుగుణంగా పనిచేయాలన్నారు. మండల వ్యాప్తంగా కమిటీలను ఎన్నుకున్నారు. ఎన్నుకున్న కమిటీ సభ్యులకు జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య దిశా



నిర్దేశం చేశారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు తనపై ఉన్న అభిమానంతో ఇంత మంది కార్యకర్తలు హాజరవ్వడం సంతోషంగా ఉందన్నారు. తన అభిమానులు శ్రేయోభిలాషులకు న్యాయం రానున్న రోజుల్లో న్యాయం చేస్తామని, తాను వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఇల్లెందు నుంచే పోటీకి దిగుతున్నట్లు వెల్లడించారు. అనంతరం సేవాలాల్ దేవాలయంలో బోగ్‌బండారో కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ కనకయ్య పాల్గొని పూజలు చేశారు.



కార్యక్రమంలో టేకులపల్లి మాజీ సర్పంచి ఇస్లావత్ రెడ్యానాయక్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, సర్పంచులు కోరం ఉమా, బోడ నిరోష, అజ్మీర బుజ్జి, మోకాళ్ల రమాదేవి, ఎదళ్లపల్లి బాబు, పాయం సమ్మయ్య, ఈసం హనుమంతు, ఉకే నర్సమ్మ, పూనెం రాంబాబు, మాడె మధు, ఎంపీటీసీలు బానోతు సరోజ, బానోత్ పూర్ణ, ఉప సర్పంచులు సురేష్, నాయకులు బుర్ర ధర్మయ్యగౌడ్, మధురెడ్డి, పోషాలు, గణేష్, భద్రు, మూడు సంజయ్, చందర్‌సింగ్, మంగీలాల్, రవి, సుభాష్, పూన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించాలి

సత్తుపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:
బీసీ కులాల వారికి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టి చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో న్యూఢిల్లిలోని జంతర్ మంతర్ వద్ద మంగళవారం మహా ధర్నా చేపట్టారు. ఈ మహా ధర్నాకు ఖమ్మం జిల్లా నుంచి హాజరైన ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులాల డిమాండ్ల సాధన కోసం ఆర్. కృష్ణయ్య అలుపెరగని పోరాటం చేస్తున్నారని, బీసీ బిల్లును చట్ట సభలలో ప్రవేశపెట్టి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ ఉద్యోగులు ప్రమోషన్లు, రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, త్వరలో చేపట్టబోయే జనగణంలో కులాల వివరాలను చేపట్టాలని, బీలసీలకు సంబంధించిన పలు సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



జాతీయ కన్వీనర్ జి.కృష్ణ, డిల్లీ ఇంచార్జి కర్రి వేణుమాధవ్, యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్, బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఎ.వరప్రసాద్ యాదవ్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్; ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, విద్యార్థి, యువజన సంఘాల మరియు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ కాలనీలపై వివక్షత వీడాలి

మరిపెడ, ఏప్రిల్4, ప్రభాతవార్త
మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాలనీ పట్ల గత 20ఏళ్లగా కొనసాగుతున్న వివక్షతను విడాలని, కాలనీ అభివృద్ధిపై నిధులు కేటాయించాలని కాలనీవాసులు కరీంబీ, జ్యోతి, కస్తూరి, పద్మ, అక్బర్, నాగరాజు, నాగుల్‌మీరా, మదార్, నరసింహ, సాలిక్, శ్రీను, ప్రసన్న, కృష్ణ, రియాజ్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీకాలనీలో స్థానిక ప్రజలు సమస్యలను వివరిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతు ఆందోళన చెపట్టారు. మైనార్టీ కాలని ఏర్పడిన నాటి నుండి ఎలాంటి మౌళికవసతుల కల్పనకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి నుండి మున్సిపాలిటీ స్థాయి వరకు పెరిగినా ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని, ఇంటిపన్ను, నల్లాపన్నుల ధరలు మాత్రం పెరిగాయన్నారు. పక్కనే ఉన్న బొత్తాలతండాలో వేగవంతంగా అభివృద్ది చేసుకుంటున్నారని, పట్టణకేంద్రంలో ఉన్న మైనార్టీ కాలనీపై వివక్ష ఎందుకు చూపుతున్నారని మున్సిపల్ అధికారులను వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నామని చెబుతున్న అధికారులు ఒక్కరోజు కూడా తమ కాలనీవైపు చూడలేదని ఆరోపించారు. తమను



ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని కాలనీవైపు కన్నెత్తికూడా చూడలేదన్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన మున్సిపల్ బడ్జెట్‌లో తమ కాలనీ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని వారు కోరారు. ఆందోళన విషయాన్ని తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ బొడ రాందాస్ అక్కడకు చేరుకొని కాలనీవాసులను శాంతింపజేశారు. ఇటీవల రూ.20కోట్ల బడ్జెట్‌తో ప్రతిపాదనలు సేకరిస్తున్నారని, కాలనీకోసం నిధులు కేటాయించేవిధంగా మున్సిపల్‌శాఖతో చర్చిస్తామని హామి ఇచ్చారు.

# గ్రామాలు సంపూర్ణ అభివృద్ధికి ప్రత్యేక దృష్టిపెట్టాలి

మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త
గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందానికి సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని గిరిపురం రైతువేధికలో స్వచ్ఛభారత్‌మిషన్, గ్రామీణఫెస్-2 కార్యక్రమంపై మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎంపిపి హాజరై మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు మండలంలోని గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతిగ్రామంలో మరుగుదొడ్లను నిర్మించి వాటిని వినియోగించేలా అవగాహన కల్పించి బహిరంగ మలవిసర్జనరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. తడి,పొడి చెత్తను వేరుచేసి రోజువారిగా సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కు



తరలించాలని, గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ధన్‌సింగ్, మండల ఇంచార్జ్ సుధాకర్, ఎంపివో పూర్ణచందర్‌రెడ్డి, ఎపివో మంగమ్మ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కురవి, ఏప్రిల్04, ప్రభాతవార్త
రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో విబేదాలు తొలగించేందుకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. అయ్యగారిపల్లి గ్రామంలో నేడు ఏర్పాటు చేసే ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి గ్రామం నుండి వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు సమన్వయకర్తలుగా పనిచేసి పార్టీలో సోదరబావం పెంపొందేవిధంగా చూడాలని అన్నారు.




## బోధకాలు వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా కిట్టులు పంపిణీ



నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:
నేలకొండపలి ్ల లోని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా కిట్టులను స్దానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ పంపిణీ చేసారు. ఈ ఫైలేరియా కిట్టు నందు బకెట్, సోపు, టవల్, ఆయింట్‌మెంట్, మగ్గు ఉంటాయి. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల హెచ్ఇవో వీరన్న, ఫార్మసిస్టు జోష్ణ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

## ఇల్లెందులో డయాగ్నస్టిక్ సెంటర్ల తనిఖీ



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు పట్టణంలోని పలు డయాగ్నస్టిక్ సెంటర్లను జిల్లా వైద్యాశాఖ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. జిల్లా వైద్యవాఖ అధికారి జేవీఎల్ శిరీష ఆదేశంతో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్డాఉతూ డయాగ్నస్టిక్‌సెంటర్ల పర్మీషన్ కాపీలను, అందులో పనిచేసే వారి అర్హత ఉందా లేదా అనే వాటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డయాగ్నస్టిక్ నిర్వాహకులు తప్పుడు రిపోర్టులు ఇచ్చినట్లు మత దృష్టికి వస్తే అట్టి సెంటర్‌ను మూసేస్తామని తెలిపారు. ఒకచోట అనుమతి తీసుకొని మరోచోట నిర్వహించినా నేరమేనని తెలిపారు. రిపోర్టు ఇచ్చేటప్పుడు దానిని పరిశీలించిన తర్వాప ధృవీకరించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుందర్, హెల్త్ ఎడ్యుకేటర్‌స టి.విజయ్‌కుమార్, రమణారెడ్డి పాల్గొన్నారు.

## వైరాలో ఆరోగ్య మహిళ కార్యక్రమం



వైరా, ఏప్రిల్04,ప్రభాతవార్త:
స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం జరిగే ఆరోగ్య మహిళా కార్యక్రమానికి డిడబ్ల్యూఓ సంధ్యారాణి హాజరై కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 8 రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని ఖమ్మం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. మిగిలిన వారికి అవసరమైన మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిపివో విష్ణువందన, సిడిపివో శారద శాంతి, స్థానిక వైద్యులు డాక్టర్ ఉదయలక్ష్మి, దేవిశ్రీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు మాలతి, బీజాన్‌బీ, హెచ్‌విలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

# రామయ్య సన్నిధిలో ఆనందోత్సాహం నడుమ..
# వసంతోత్సవం

**ఆద్యంతం శ్రీరామనామ స్మరణ మధ్య ఆనంద క్రీడ ● పాల్గొన్న భక్తులు**





భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష పుష్కర బ్రహ్మోత్స వాలలో భాగంగా పట్టాభిషిక్తుడైన కళ్యాణ సీతా రాముడికి మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు అర్చకస్వాములు వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకస్వాములు దేవస్థానం ఆవరణంలోని బేడా మండపంలో సీతారాముల ఉత్సవమూర్తులను ఆసీనులను చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వసంతాలు చల్లి శాస్త్రోక్తంగా వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని, కన్నులారా శ్రీస్వామి వారి మహోత్సవం వీక్షించి పునీతులయ్యారు. అనంతరం తిరువీధి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రీసీతారామచంద్రమూర్తి సూర్యప్రభ వాహనంపై ఆసీనులై స్వయంగా ప్రజల మధ్యకు వెళ్ళి దర్శనమిచ్చారు. అదేవిధంగా రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు శ్రీసీతారాముల వారిని గజ వాహనంపై ఆసీనులై ప్రజలకు దర్శనమిస్తారు. తిరువీధి సేవ కార్యక్రమంలో భాగంగా సూర్యప్రభ, గజ వాహనాలపై దర్శనమిస్తున్న శ్రీసీతారామ చంద్రమూర్తుల వారిని దర్శించుకునేందుకు స్థానికులు, చుట్టుపక్కల భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీస్వామి వారి కన్నులారా వీక్షించి పునీతలయ్యారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శిక్షణా ఐపిఎస్ అధికారి అవినాష్ కుమార్

ఖమ్మం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ఐడీవోసీలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌ను శిక్షణా ఐపీఎస్ అవినాష్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అవినాష్ కుమార్‌ను కలెక్టర్ అభినందించారు.



# ప్రశ్నాపత్రాల లీకుచేస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటాం

**- పరీక్షల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా, పటిష్ట నిఘా ఉండాలి**

**- పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు**

**- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఎంతో ప్రతిష్ఠాత్మకమైన పరీక్షలను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు నిర్వహణపై మంగళవారం రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ, మున్సిపల్, రవాణా, చీఫ్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్ష కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వంటివి తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పటిష్ట పర్యవేక్షణ నిఘా పరిశీలన చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్సు కేంద్రాలు మూసి ఉంచాలని, ఏదేని అక్రమాలకు పాల్పడినా, ప్రశ్నాపత్రాలు లీకు చేసినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్షలు నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట నిఘా ఉండాలని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఎంతో ప్రశాంతంగాపకడ్బందీగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఇప్పటికే రెండు పరీక్షలు పూర్తి కాగా మిగిలిన నాలుగు పరీక్షలు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్లు, ఎంపీడీవోలు తనిఖీలు చేయాలని చెప్పారు. ప్రశ్నాపత్రాలు, జవాబుపత్రాలు తీసుకెళ్లడంలో అత్యంత జాగ్రత్త వహించాలని అన్నారు. ఏదేని పొరపాటు జరిగినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్, జిల్లా వైద్యాధికారి శిరీష, పంచాయతీ అధికారి రమాకాంత్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**- పరీక్షా సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టరు..అదనపు కలెక్టర్లు**

**- రెండవ రోజు 57 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు**

ఖమ్మం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పదవ తరగతి పరీక్షా సెంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాశాఖాధికారి, అసిస్టెంట్ కమిషనర్లు పలు సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష 103 సెంటర్లలో నిర్వహించగా, ఈ పరీక్షకు 16,860 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 16,803 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 57 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్, ఎన్నెస్పీ కాలనీ ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల నిర్వహణకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా పర్యవేక్షించాలని, ఇన్విజిలేటర్స్‌ను ఆదేశించారు. పరీక్షా హాల్లో నిరంతరం విద్యుత్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జిరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్ఠంగా అమలు చేయాలని అన్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, సిట్టింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడలని అధికారులకు సూచించారు.

## భద్రాద్రి రామయ్య సేవలో కేరళ ఐజీ లక్ష్మణ్‌నాయక్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం కేరళ ఐజీ లక్ష్మణ్‌నాయక్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా లక్ష్మణ్‌నాయక్ శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు మాట్లాడుతూ .. గత నెల 31న జరిగిన భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకంలో వినియోగించే అతి విలువైన అత్యంత ప్రాధానమైన త్రివేండ్రంలోని అనంతపద్మనాభస్వామి ఆలయం వద్ద గల శ్రీరామ పుష్కరిణి జలాన్ని సేకరించడానికి దక్షిణ వైపుకు వెళ్ళిన భద్రాద్రి అర్చకులకు పుష్కరిణి జలాన్ని సేకరించడానికి సహకరించడంలో లక్ష్మణ్ నాయక్ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు.